
PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03 నెల్లూరు, 05.07.2013, శుక్రవారం సంపుటి : 33 సంచిక : 05 పేజీలు : 12, వెల : ₹ 4




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి  సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com

## నింగినంటిన గెలుపు

### ఇస్రోకు ఇదో మలుపు



తనవైపే వస్తున్న
నిప్పుల బాణాన్ని చూసి
నింగిలోని చందమామ
బెదిరిపోయాడు...
నారింజ నిప్పులతో
నింగికేసి దూసుకొస్తున్న
ఆకాశమువ్వలాంటి
ఆ మతాబును చూసి
చుక్కలే చిన్నబోయాయి...

అగ్గిపిడుగులా
వస్తున్న
ఆ బాణం
తమ గుండెలను
ఎక్కడ
చీలుస్తుందోనని
భయపడి
మబ్బులు పక్కకు
తొలిగాయి.

(మిగతా 10వ పేజీలో)

రాజకీయ క్రీ(నీ)డ

## రాష్ట్రానికి తెలంగాణ చీడ!

### నేతలంతా ఆటగాళ్ళే... ప్రజలే బలిపశువులు

*తెలంగాణ కథ క్లైమాక్స్‌కు చేరిందా? రాష్ట్ర విభజనపై కేంద్ర నిర్ణయం అతికొద్ది రోజుల్లోనే వెలువడనుందా? మరి ఆ నిర్ణయం ఏ విధంగా వుండబోతుంది? ఆ నిర్ణయంతో తెలంగాణలో పండుగ చేసుకుంటారా? సీమాంధ్రలో మళ్ళీ ఉద్యమాలు రేగుతాయా? లేదంటే తెలంగాణవాళ్ళే మళ్ళీ రోడ్డెక్కుతారా అనేది చూడాలి!*

కొత్తగా రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా వచ్చిన దిగ్విజయ్‌సింగ్ రాష్ట్రంలో మళ్ళీ మంచి సెగనే పుట్టించాడు. ఆ సెగ ఎలా వుందంటే... ఏడాదో, నెలో, వారంలోనో కాదు ఇంకొద్ది రోజుల్లోనే రాష్ట్ర విభజనకు పరిష్కారం అన్నట్లుగావుంది. హైదరాబాద్‌కు వచ్చిన ఆయనను అటు ఆంధ్రావాళ్ళు, ఇటు తెలంగాణ వాళ్ళు కలిసారు. అయితే దిగ్విజయ్‌సింగ్ ప్రత్యేకంగా తెలంగాణ జేఏసి కన్వీనర్ కోదండరాంను కలిసి మాట్లాడడం చర్చనీయాంశమైంది. ఇక నాన్చేది లేదు... తెలంగాణను తేల్చి పడేస్తాం అన్నట్లుగా దిగ్విజయ్ ప్రకటనలు చేసాడు. ఏఐసిసి కార్యవర్గ భేటీలోనే నిర్ణయం, దీనికి సంబంధించి రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేయాలని ఇరు ప్రాంతాల నేతలను ఆయన కోరారు. దిగ్విజయ్‌సింగ్ మాటలతో హుషారొచ్చిన టి-కాంగ్రెస్ నేతలు తెలంగాణ సాధన పేరుతో భారీ సభ నిర్వహించారు. కేంద్రం తెలంగాణను ప్రకటిస్తే ఆ ఖ్యాతిని తమ ఖాతాలో జమ చేసుకోవాలనేది కాంగ్రెస్ ఆలోచన. కాంగ్రెస్

(మిగతా 10వ పేజీలో)

## 'అధికార' బదిలీలు



### శ్రీధర్ స్థానంలో శ్రీకాంత్
### రమణకుమార్ వెడలి.. రామకృష్ణ వచ్చె!


రెండేళ్ల మూడు నెలల పాటు జిల్లా కలెక్టర్‌గా సమర్థవంతంగా సేవలందించిన బి.శ్రీధర్ బదిలీ అయ్యారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఆయనను ప్రభుత్వం బదిలీ చేసింది. కొంతకాలంగా శ్రీధర్ బదిలీకి రాజకీయంగా ప్రయత్నం జరుగుతున్నా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆయనను కదలనీయలేదు. అయితే పంచాయితీ ఎన్నికలదాకా ఆయన బదిలీ జరగకపోవచ్చని వూహిస్తున్న తరుణంలో అనూహ్యంగా ఆయన బదిలీ జరిగింది. ఇది సాధారణ బదిలీ మాత్రమే! (మిగతా 10వ పేజీలో)

## డా॥ సి.యం.కె.రెడ్డికి మరో ప్రతిష్ఠాత్మక అవార్డు

(వివరాలు 12వ పేజీలో)



లండన్‌లోని హౌస్ ఆఫ్ పార్లమెంటులో "జీవిత సాఫల్య పురస్కారం" స్వీకరిస్తున్న డా॥ సి.యం.కె.రెడ్డి. బ్రిటీష్ సౌత్ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ మరియు బ్రిటీష్ పార్లమెంట్‌మెంబర్ శ్రీ వీరేంద్రశర్మ ఈ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ మలయాళ సినీ గాయకుడు, నటుడు పృధ్వీరాజ్ కూడా పాల్గొన్నాడు.



# పల్లెల్లో ఓట్ల పండుగ

**• అభ్యర్థుల వేటలో పార్టీలు • ప్రచారం బాటలో నేతలు**

లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాల్టీ, జడ్పీ... గ్రామాలలో ఈ ఎన్నికలను పెద్దగా పట్టించుకోరు. కాని పంచాయితీ ఎన్నికలంటే పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంటుంది. పంచాయితీ ఎన్నికలలో పార్టీల ప్రభావం వుండదు. రాహుల్‌గాంధీ, నరేంద్ర మోడీ, జగన్‌మోహన్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు నాయుడులను చూసి ఓట్లేసే పరిస్థితి వుండదు. గ్రామాలలో పార్టీలకంటే వర్గాలే కీలకపాత్ర పోషిస్తాయి.

పంచాయితీ ఎన్నికలు పార్టీల కంటే కూడా వ్యక్తులు, తెగల మధ్య యుద్ధంగా జరుగుతుంటాయి. రిజర్వేషన్లు ఖరారు కాగానే గ్రామసీమల్లో రాజకీయాలు వేడెక్కాయి. జిల్లాలోని 940 పంచాయితీలకు రిజర్వేషన్లు పూర్తయ్యాయి. మహిళలు సగం సీట్లలో పోటీ చేయనున్నారు. జనరల్ పురుషులకు ఈసారి తక్కువ స్థానాలే! ఇవి పార్టీ గుర్తుల మీద జరిగే ఎన్నికలు కావు. అయినా గ్రామాలలో బలం పెంచుకోవడానికి ప్రధాన రాజకీయపార్టీల నేతలంతా రంగంలోకి దిగారు. అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, మాజీఎమ్మెల్యేలు, ఆయా పార్టీల నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు రంగంలోకి దిగి ఏ పంచాయితీకి ఎవరు అభ్యర్థి అనేది నిర్ణయిస్తున్నారు.

2014ఎన్నికలకు మంచి ఊపుతో పోవాలంటే పంచాయితీలలో సత్తా చాటుకోవాలి. ఎన్ని పంచాయితీలు చేతిలో వుంటే అంత బలం అనే అంచనాతో రాజకీయపార్టీలున్నాయి. మొన్న సహకార ఎన్నికలలో ఆత్మవిశ్వాసానికి బదులు అతివిశ్వాసానికి పోయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దెబ్బతింది. జిల్లా పార్టీకి పెద్దదిక్కుగా వున్న మేకపాటి సోదరులు తమ సొంత మండలంలోని రెండు సొసైటీలనే గెలిపించుకోలేక పోయారు. పదిరూపాయలు ఖర్చుపెట్టగలిగి వుంటే మొన్న మరికొన్ని సొసైటీలు వైకాపాకు దక్కివుండేవే! ఆ ఖర్చుపెట్టే దిక్కులేకే చేజేతులా పోగొట్టుకున్నారు. కాని పంచాయితీలలో కరెక్ట్‌గా లెక్కరానుంది. మండలాలవారీగా, నియోజకవర్గాల వారీగా పంచాయితీల లెక్క వుంది. ప్రతి నియోజకవర్గానికి వైకాపా తరపున ఇన్‌ఛార్జ్‌లను

(మిగతా 5వ పేజీలో)



# 'గిరి'నాదే... బరిలో నేనే!

**జాగ్రత్త పడుతున్న నేదురుమల్లి కుమారుడు**


జిల్లా రాజకీయాలలో మిగతా నాయకులు ఒకప్పుడు నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిని చూసి భయ పడేవాళ్లు. ఆయనతో పెట్టుకుంటే ఎక్కడ బొక్క పెడతాడోనని బెదిరి చచ్చేవాళ్లు. ఆయన దృష్టి తమ మీద పడకుండా వుండడం కోసం నానా తంటాలు పడేవాళ్లు. సీట్ల కొరకు ఆయన కరుణాకటాక్షాల కోసం పడిగాపులు కాసేవాళ్లు.

కాంగ్రెస్‌పార్టీ పరంగా జిల్లాకు సంబంధించినంతవరకు లోక్‌సభ సీటును మొదలుకొని అసెంబ్లీలు, మున్సిపాల్టీలు, వార్డులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సహకార సంఘం ఛైర్మెన్‌లు... ఎన్నికలు ఏవైనా అభ్యర్థులను మాత్రం ఆయనే నిర్ణయించేవాడు. ఇలా కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా ఆయన టిక్కెట్లు రాకుండా చేసిన సందర్భాలున్నాయి. పంచాయితీ వార్డు మెంబర్లుగా పనికిరాని వాళ్లకు కూడా ఎంపీ సీట్లిచ్చిన సంఘటనలున్నాయి.

ఓడలు బండ్లు, బండ్లు ఓడలు అవుతాయంటారు. ఇతర రంగాలలో ఏమోగాని రాజకీయాలలో మాత్రం ఇది కనిపిస్తుంటుంది. ఒకప్పుడు జిల్లాలో అన్ని సీట్లకు అభ్యర్థులను ప్రకటించిన ఘనత నేదురుమల్లిది. ఇప్పుడు సొంత నియోజకవర్గం వెంకటగిరి సీటన్నా వస్తుందా? రాదా? అనే అయోమయ పరిస్థితి ఆ కుటుంబంలో నెలకొని వుంది.

దాదాపు మూడు దశాబ్దాలకు పైగా నేదురుమల్లి కుటుంబం వెంకటగిరి నియోజకవర్గాన్ని అంటిపెట్టుకునేవుంది. ఓడినా, గెలిచినా వాళ్లు ఈ నియోజకవర్గాన్ని వీడడం లేదు. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి

(మిగతా 5వ పేజీలో)



# హై'టెన్షన్' పెడుతున్నాయి

**• లైను పడిందా... రేటు గోవిందా!**

నెల్లూరులోని మాగుంట లేఅవుట్ వంటి ఖరీదైన ప్రాంతంలో అంకణం స్థలం 3లక్షల నుండి 10లక్షల దాకా వుంది. అలాంటి ప్రాంతంలో హైటెన్షన్ లైన్ పడిందనుకోండి... ఆ లైన్ క్రింద వుండే స్థలాలు అంకణం 50వేలకు కూడా కొనరు. హైటెన్షన్ లైన్ ప్రభావం అలాంటిది. హైటెన్షన్ లైన్ పడిందంటే భూముల ధరలు అమాంతం పాతాళానికి పడిపోతాయి.

జిల్లాలో పెద్దసంఖ్యలో విద్యుత్ ప్రాజెక్టులు వస్తున్నాయి. విద్యుత్ సరఫరా కోసం ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్న హైటెన్షన్ లైన్లు రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. హైటెన్షన్ టవర్లు వెలుస్తుండడంతో అవి వున్న చోట భూములను కొనేవాళ్లు కనిపించడం లేదు.

కృష్ణపట్నం పోర్టు వద్ద పదుల సంఖ్యలో విద్యుత్ ప్రాజెక్టులు పూర్తవుతున్నాయి. వీటి నుండి విద్యుత్ మొదట పవర్‌గ్రిడ్‌లకు సరఫరా అవుతుంది. అక్కడనుండి ఎక్కడికి ఎంత విద్యుత్ అనేది పంపిణీ అవుతుంది. మనుబోలు మండలం కాగితాలపూర్ వద్ద ఇప్పటికే 400మెగావాట్ల పవర్‌గ్రిడ్ వుంది. తాజాగా దానికి సమీపంలోనే మరో 400మెగావాట్ల పవర్‌గ్రిడ్ పూర్తి కావచ్చింది. అలాగే ఇంకో 765కిలోవాట్ల సామర్థ్యంలో మరో గ్రిడ్ రానుంది. ఈ పవర్‌గ్రిడ్‌ల మూలంగా చుట్టుపక్కల ఎక్కడ చూసినా హైటెన్షన్ టవర్లే కనిపిస్తున్నాయి. ఒక్కో టవర్‌కు 10 నుండి 20సెంట్ల భూమి అవసరమవుతుంది. విద్యుత్ కంపెనీలు టవర్ల నిర్మాణానికి రైతులకు తక్కువ పరిహారమే అందిస్తున్నాయి. ఈ పరిహారం మాటెలావున్నా అసలు హైటెన్షన్ టవర్ పడడంతోటే ఆ భూమి విలువ దారుణంగా పడిపోతుందని రైతులు వాపోతున్నారు. మనుబోలు మండలంలో జాతీయ రహదారి వెంబడి పొలాల్లో ఎటు చూసినా ఈ హైటెన్షన్ టవర్లే కనిపిస్తున్నాయి. రాబోయే కాలంలో జిల్లా తీరప్రాంతంలో పవర్‌ప్రాజెక్టులు మరిన్ని పెరిగే అవకాశాలున్నాయి. తద్వారా పవర్‌గ్రిడ్‌లకు విద్యుత్ సరఫరా చేసే హైటెన్షన్ టవర్లు కూడా పెరగనున్నాయి. దీనివల్ల భూములకు ధరలు పడిపోయి రైతులకు శరాఘాతంగా మారనుంది.

# 20సూత్రాలలో మనమే ముందు



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 20సూత్రాల పథకం అమలులో నెల్లూరుజిల్లాకు మొదటిస్థానం దక్కింది. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి చేతులమీదుగా పాతకలెక్టర్ బి.శ్రీధర్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర వ్యవహారాల పరిశీలకులు దిగ్విజయ్‌సింగ్, పీసీసీ అధ్యక్షుడు బొత్స సత్యనారాయణ, 20సూత్రాల పథకం అమలు కమిటీ ఛైర్మెన్ ఎస్.తులసిరెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయం పెరిగింది

**ఆనందంలో అభ్యర్థులు**



గ్రామ పంచాయితీ ఎన్నికల వ్యయాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం రెండింతలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఉండే ఖర్చులకు తగ్గట్లు వ్యయాన్ని కూడా పెంచడంతో రాజకీయవర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఎన్నికల ప్రచారానికి సంబంధించి గతంలో 10వేల జనాభాకంటే తక్కువగా ఉండే పంచాయతీ నుంచి పోటీచేసే అభ్యర్థులు కేవలం 20వేల రూపాయలు మాత్రమే ప్రచారానికి ఖర్చుపెట్టాల్సి ఉండేది. ప్రస్తుతం ఆ వ్యయాన్ని [illegible]వేలకు పెంచారు. అదే విధంగా పదివేల జనాభాకంటే ఎక్కువగా ఉండే పంచాయితీల్లో గతంలో 40వేలు ప్రచారవ్యయాన్ని 65వేలకు పెంచారు. ఎంపిటీసీ స్థానాలకు పోటీచేసే అభ్యర్థుల ప్రచార ఖర్చును 50వేల నుండి 80వేలకు పెంచారు.

# స్థానిక సమరానికి 'సై'

**- వైకాపా కన్వీనర్ మేరిగ మురళి**



ప్లీనరీ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మేరిగ మురళి, కోటంరెడ్డి, అనిల్ తదితరులు

నెల్లూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఈనెల 1న విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీ జిల్లా కన్వీనర్ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ఇడుపులపాయలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిరోజైన ఈనెల 8న జరుగనున్న (ప్లీనరీ) సర్వసభ్య సమావేశానికి జిల్లా నుంచి పార్టీ కార్యకర్తలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ప్రజాసంక్షేమాన్ని మరిచి పాలకపక్షం, ప్రతిపక్షం కుమ్మక్కయ్యాయని దుయ్యబట్టారు. ప్రజలకు వారి కుమ్మక్కు రాజకీయాన్ని విశదపరచి దోషులుగా నిలపాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ప్లీనరీ ఒక్కరోజు మాత్రమే జరుగుతుందని, జిల్లా నుంచి కార్యకర్తలు విరివిగా తరలి రావాలని పేర్కొన్నారు. పార్టీ సమన్వయకర్తలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి డా॥అనిల్‌కుమార్‌యాదవ్‌లు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు, సాధారణ ఎన్నికలు ఎంతో దూరంలో లేవని పార్టీశ్రేణులు అందుకు సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి వెంకటప్రసాద్, స్పందన ప్రసాద్, సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, పాండురంగారెడ్డి, వహీద్‌బాషా, మధుసూదన్‌రెడ్డి, భాజాపళి తదితరులు పాల్గొన్నారు.

# JEE-MAIN 2013 బి.టెక్/బి.ఆర్క్ అన్ని కేటగిరీలలో ఆలిండియా టాప్ 10 లో 10 ర్యాంకులతో పాటు
# ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 100 లోపు 68 ర్యాంకులతో
# ఆలిండియా టాప్ ర్యాంకులన్నీ ఏకపక్షమే... శ్రీచైతన్య నారాయణ పక్షమే.

ఈ మాట ఏ ఒక్కరిదో కాదు... భారతదేశంలో ప్రతి ఒక్కరిదీ

All India 1 Rank B. Tech — Piyush Arya
All India 2 Rank — K. Suma
All India 3 Rank — N. Rajiv Teja
All India 4 Rank — P. Karthikeya Sharma
All India 5 Rank — P. Akhil
All India 6 Rank — Sai Sandeep Reddy .P
All India 7 Rank — S. Srikanth
All India 8 Rank — P. Sai Kishan
All India 9 Rank — Pathak Anand
All India 10 Rank — T. Akhil
All India 1 Rank B. Arch — Y. Akhil Kumar

ఆలిండియా ఓపెన్ కేటగిరి B.Tech/ B.Arch విభాగంలో 100 లోపు 68 ర్యాంకులతో సంచలనం సృష్టించిన శ్రీచైతన్య నారాయణ

4 5 6 9 10 14 15 17 19 20 20 22 22 23 24 24
25 26 28 28 29 29 32 35 37 39 42 44 46 47 48 50
51 51 53 54 55 56 57 59 61 62 64 65 65 66 67 70 71
72 77 78 79 80 82 83 83 84 86 88 91 93 93 94 96 99

B.Tech / B.Arch లో సాధించిన ర్యాంకులు
# 60419

All India B.Tech/ B.Arch Open Category Ranks

| Rank Ranges | Below 100 | Below 500 | Below 1000 | Below 2000 | Below 5000 | Below 10000 |
|---|---|---|---|---|---|---|
| All India Ranks | 68 | 330 | 590 | 1070 | 2269 | 3816 |


ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం

| సైఫాబాద్, లక్డీకాపూల్ (టెస్కార్) హైదరాబాద్ | కాపూరి హిల్స్, మాదాపూర్, హైదరాబాద్ | మయూరి భవన్, గురునానక్ కాలనీ, విజయవాడ. | వేదవ్యాస్ భవన్, ఆసిల్‌మెట్ట, వైజాగ్. | వేదవ్యాస్ భవన్, రాఘవేంద్రనగర్, తిరుపతి. | ధనలక్ష్మీపురం నెల్లూరు. |
|---|---|---|---|---|---|
| 9247088401 | 9248080813 | 9246495924 | 9059885550 | 9912378646 | 9000310264 |
| 9912343960 | 9000309548 | 9059889550 | 9912341686 | 9908638027 | |

# శ్రీచైతన్య నారాయణ
## IIT అకాడమి

PDF Compressor Free Version






## గబ్బు రాజకీయం

ఉత్తరాఖండ్‌లో వరదబాధితులను ఆదుకోవడంలో కూడా మన రాజకీయనాయకులు సిగ్గుమాలిన చర్యలకు పాల్పడ్డారు. బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలేగాని ఓట్ల దృక్పథంతో కాదు. ఉత్తరాఖండ్ వరద బాధితులను తమ విమానాలే ఎక్కాలని తెలుగుదేశం, కాంగ్రెస్ నాయకులు బలవంతం చేసిన తీరు చూస్తుంటే వీళ్ల మీద చాలా అసహ్యం కలుగుతుంది.

వెందోటి నారాయణరెడ్డి,
గూడూరు.

## తెలంగాణ ఇవ్వడమే మేలు

ప్రత్యేకతెలంగాణ ప్రకటించడమే మంచిది. దీనివల్ల ఆంధ్రా ప్రాంతమన్నా అభివృద్ధి చెందుతుంది. ఇప్పటికి కూడా విడిపోకపోతే నిధులన్నీ హైదరాబాద్ మీదే పోస్తారు. తెలంగాణ ఇస్తే ప్రజాప్రతినిధులు తప్ప ప్రజలు నష్టపోరు. వారి ఆస్తులు పోతాయని వారి భయం. అందుకే సమైక్యాంధ్ర అంటున్నారు.

జి.వి. శేషారావు, కనిగిరి.

## మద్యంతోనే అనర్థం

రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్నే ప్రధాన ఆదాయ మార్గంగా ఎంచుకుంటుండడం విచారకరం. అధిక ఆదాయం కోసం వైన్‌షాపులను కూడా బార్లలా మార్చే ప్రక్రియ వల్ల రాష్ట్రంలో తాగుబోతుల సంఖ్య పెరిగే అవకాశముంది. తద్వారా నేరాలు పెరుగుతాయి.

మావిళ్లపల్లి శ్రీహరినాయుడు,
నెల్లూరు.

## గిన్నిస్ బుక్కులో చంద్రబాబు

ఒకనర్తకి నృత్యం చేస్తూమధ్యలో నృత్యం చేయడం ఆపి, మద్దెలు వాయించే ఆయన్ని గుడ్లురిమి చూస్తూ, 'నీ మద్దెల ఓడు' అన్నదట. అలా ఉంది చంద్రబాబు తీరు. ప్రతిపక్షపాత్ర పోషించలేక, రెంటికి చెడ్డ రేవడై తన పార్టీ నుండే వలసలను ఆపలేక, దిక్కుతోచక షర్మిల, విజయమ్మ విమర్శలకు స్పందించి జవాబులివ్వాల్సిందిపోయి 'సాక్షి' పేపర్ని, సాక్షి ఛానెల్‌ని బహిష్కరిస్తానని ప్రకటించడం చూస్తే 2014 లోనూ ఓడి, యావజ్జీవ ప్రతిపక్ష నేతగా గిన్నిస్‌బుక్కులో స్థానం సంపాదించే విధంగా ఉంది!

కురుగూరు రంగనాథం,
నెల్లూరు.

## 'ప్రభా'తం


వారి వీరత్వం ముందు ప్రళయాన్ని సృష్టించిన హిమాలయాలు తలదించుకున్నాయి. వారి మానవత్వాన్ని చూసి... ఈ ప్రపంచంలో మాకంటే ఎత్తు ఎవరుంటారనుకునే ఆ మంచుశిఖరాలు సిగ్గుపడుతున్నాయి. వారి సేవాయజ్ఞం ముందు ఆకాశాన్నంటే శిఖరాలు సైతం చిన్నబోయాయి. ప్రళయానికి ఎదురునిలిచి, విరుచుకుపడ్డ విలయానికి వెన్ను చూపక వేలాదిమంది ప్రజలను కాపాడిన భారత సైనికులకు ఈరోజు జాతియావత్తు నిండు మనస్సుతో సలాం చేస్తుంది. సైనికులకు ప్రత్యేకాధికారాలను కల్పించే చట్టాలను వ్యతిరేకిస్తున్న కొందరు ముఖ్యమంత్రులు సైతం ఉత్తరాఖండ్ వరదల్లో వారు చూపిన తెగువచూసి జైజవాన్ అని నినదిస్తున్నారు.

డెహ్రాడూన్‌లో పట్టుమని ఓ వందమంది వరదబాధితులను తమతమ విమానాలెక్కించుకునే విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రెండు ప్రధాన రాజకీయపార్టీల ఎంపీలు ఎంత ఛండాలంగా తిట్టుకున్నారో లోకమంతా విందీ... చూసింది కూడా! ఉత్తరాఖండ్‌లో వరద బాధితులకు చేయూతనిచ్చినందుకు రాజకీయపార్టీలకు ప్రతిఫలం కావాలి. ప్రచారం కావాలి. రేపు ఎన్నికలలో అది ఓట్ల రూపంలో లాభంగా రావాలి. ఒక్క రాజకీయ నాయకుల సంగతేంటి... మీడియా కూడా వారితో పోటీపడుతుంది. బాధితుల బాధలను గాలికొదిలేసి, మొదట కవరేజీ మాదంటే మాదంటూ పోటీపడడమే కాక, నలుగురు బాధితులను కాపాడారంటే నాలుగైదు ఎపిసోడ్‌లు దాని చుట్టూ అల్లుతారు. కాని ఉత్తరాఖండ్ వరదల్లో వేలాదిమందిని తమ ప్రాణాలను పణంగా పెట్టి కాపాడిన వీరసైనికులు ఎటువంటి ప్రచారాన్ని కోరుకోలేదు. ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించలేదు. వాళ్ల ఆశించిందల్లా వరదల్లో చిక్కుకున్న ప్రతి ఒక్కరినీ కాపాడాలనే! వాళ్లూ మనుషులే... వాళ్లవీ ప్రాణాలే... వాళ్లకీ పెళ్లాం, బిడ్డలు, తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు, ఆప్తులు, కుటుంబ బాంధవ్యాలు వుంటాయి. బాధితులను కాపాడేందుకు వారికి అతీంద్రియశక్తులేమీ లేవు. ప్రళయం విరుచుకుపడ్డప్పుడు వాళ్లైనా కొట్టుకుపోక తప్పదు. అతీంద్రియ శక్తులేవీ లేకపోయినా దేశం పట్ల, ఈ దేశ ప్రజలందరూ నా సహోదరులు అనే భావం పట్ల వారికున్న భక్తి, గౌరవమే ఇన్ని వేలమందిని కాపాడేలా చేసింది.

ఎనభైఏళ్ల చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కురిసిన వర్షాలకు ఉత్తరాఖండ్ అతలాకుతలమైపోయింది. చార్‌ధామ్ యాత్రలో లక్షలమంది యాత్రికులున్నారు. ఎప్పుడూ ప్రశాంతంగా కనిపించే నదులు, సరస్సులు ఉగ్రరూపం దాల్చాయి. వరదల రూపంలో పుణ్యక్షేత్రాలపై విరుచుకుపడ్డాయి. వేలమందిని పొట్టనపెట్టుకున్నాయి. లక్షకుపైగా యాత్రికులు చెట్లు, పుట్టలు, గుట్టలు ఎక్కారు. ఏ మాత్రం కాలుజారినా లోయల్లో ఉగ్రరూపమెత్తిన నదుల ప్రవాహంలో కొట్టుకొని పోవాల్సిందే! రోడ్లు తెగిపోయాయి, వాహనాలలో కాదు, నడిచే దారి కూడా లేదు. ఆకలిదప్పులు చుట్టుముట్టాయి. చలిపులి పంజా విసిరింది. లక్షకుపైగా యాత్రికులకు చావు కళ్లముందు కనిపించసాగింది.

ఇలాంటి ఆపత్కర పరిస్థితుల్లో వాయువేగంతో భారత సైన్యం స్పందించింది. కొన్ని గంటల వ్యవధిలోనే వరద ప్రాంతాలకు చేరుకుంది. హెలికాప్టర్ల ద్వారా అత్యవసరసేవలు అందించారు. ముందు బాధితులకు ఆహారపొట్లాలు, మంచినీళ్లు అందజేసి వారికి ప్రాణాలమీద ఆశ కల్పించారు. ఉధృతంగా పారుతున్న నదుల మీద తాత్కాలిక వంతెనలు నిర్మించి వారిప్రాణాలకు తమ ప్రాణాలను అడ్డేసి దాటించారు. ముసలి, ముతక, చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా తమ కంటపడ్డ ప్రతి యాత్రికుడి ప్రాణాలను వారు రక్షించారు. బాధితులను రక్షించే యజ్ఞంలో సైన్యానికి చెందిన ఎంఐ-17 హెలికాప్టర్ ప్రతికూల వాతావరణంలో కూలిపోయి 20మంది సిపాయిలు స్వర్గస్తులైనా కూడా మన సైన్యం సహాయకచర్యల్లో ఏ మాత్రం వెన్నుచూపలేదు. బాధితులను ఆదుకునేందుకు ముందుకే కదిలింది. ప్రకృతి పగబట్టినట్లుగా ఎప్పటికప్పుడు ప్రతికూల వాతావరణం సృష్టించినా, సైన్యం ఆ వాతావరణాన్ని సైతం అధిగమించి బాధితులకు అండగా నిలిచింది.

### జవానులారా.. జేజేలు



ఉత్తరాఖండ్‌లో నిరంతరాయంగా 17 రోజుల పాటు కొనసాగిన సైనిక సహాయ చర్యలకు తెరపడింది. ప్రాణాలతో వున్న ప్రతి బాధితుడిని ఒడ్డుకుచేర్చి ప్రాణాలు కాపాడిన భారత వీరజవాన్‌లకు జాతియావత్తూ సెల్యూట్ చేస్తుంది. లక్షకుపైగా ప్రాణాలను కాపాడిన భారతసైన్యం తెగువకు జోహార్!

ఉత్తరాఖండ్‌లో ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, అధికార వ్యవస్థలు చేయలేని అన్ని పనులు భారత సైన్యం చేసింది. గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా సహాయపునరావాస కార్యక్రమాలు చేపట్టడం మొదలు, దిక్కుమొక్కూ లేని మృతదేహాలకు అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించడం వరకు ఉత్తరాఖండ్‌లో మన సైనికులు అందించిన సేవలు వెలకట్టలేనివి. దేశం పట్ల అంకితభావంతో చేస్తున్న మన జవానులను చూస్తుంటే మనకొక ధీమా, ధైర్యం కలుగుతుంది... ఈ దేశాన్ని రాజకీయపార్టీలు తాకట్టుపెట్టాలని చూస్తే చివరకు మన సైన్యమే మన దేశాన్ని కాపాడుతుందని. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడంలో అగ్రరాజ్యసైన్యం కూడా మన సైన్యం ముందు దిగదుడుపేనని పలు సందర్భాలలో తేలింది. గతంలోనూ దేశంలో వరదలు, తుఫాన్‌లు, సునామీలు, భూకంపాల రూపంలో ప్రకృతి విరుచుకుపడ్డప్పుడు మన జవాన్‌లు నిర్వర్తించిన పాత్ర అమోఘం... వారి సేవలకు జాతి మొత్తం ఈరోజు సెల్యూట్ చేస్తుంది.

## 'అంతర్'జాతీయం

- సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా తమిళనాడుకు చెందిన పి.సదాశివం(64) నియామకం ఖరారైంది. ఆయన నియామకానికి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు చరిత్రలో ప్రధానన్యాయమూర్తిగా తమిళనాడుకు చెందిన వ్యక్తి ఎన్నికకావడం ఇదే ప్రథమం. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అల్తమస్ కబీర్ ఈ నెల 18న పదవీ విరమణ చేస్తారు. ఆరోజే సదాశివం బాధ్యతలు స్వీకరిస్తారు.
- శత్రువులపై దాడి సామర్థ్యాన్ని మరింత పెంచుకొనేందుకు 150కిలోమీటర్ల దూరం చేరగల పృథ్వి క్షిపణుల స్థానంలో ప్రహార్ క్షిపణులను మోహరించనున్నారు. సామర్థ్యం, ఖచ్చితత్వం విషయంలో ప్రహార్ పనితీరు మెరుగ్గా వుంటుందని డిఆర్‌డిఓ చీఫ్ అవినాష్ చందర్ పేర్కొన్నారు.
- భారత వైమానిక దళం వైస్‌చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అరూఫ్‌రహా 1వ తేదీ బాధ్యతలు స్వీకరించారు.
- తృతీయ కూటమి ఏర్పాటు అంశాన్ని తమ పార్టీ 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాతే పరిశీలిస్తుందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయంసింగ్ యాదవ్ పేర్కొన్నారు.
- వాయువ్య పాకిస్థాన్‌లోని పెషావర్‌లో ఆదివారం జరిగిన తీవ్రవాదుల బాంబు దాడిలో 17మంది మరణించగా, 50మంది గాయపడ్డారు.
- దక్షిణ కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ట్రాక్ వద్ద 1వ తేదీ ఉగ్రవాదులకు భద్రతా సిబ్బందికి మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు మరణించారు. ఈ కాల్పుల్లో ఓ భద్రతా సిబ్బంది కూడా చనిపోయాడు.
- జార్ఖండ్‌లో మావోయిస్టులు విరుచుకుపడ్డారు. 2వ తేదీ దుమ్‌కా జిల్లాలోని అటవీప్రాంతంలో మావోయిస్టులు జరిపిన దాడిలో పాకూరు జిల్లా ఎస్పీ అమరజిత్ బలిహార్‌తో పాటు మరో 5మంది పోలీసులు బలయ్యారు. అమరజిత్ 2003 బ్యాచ్ ఐపిఎస్ అధికారి.
- నిజాం పాలనలో వున్న హైదరాబాద్‌ను విలీనం చేయడంలో అప్పటి హోంమంత్రి సర్దార్‌వల్లభాయ్‌పటేల్ కృషి అమోఘమని బీజేపీ అగ్రనేత అద్వానీ తన బ్లాగ్‌లో పేర్కొన్నారు. నాటి ప్రధాన జవహర్‌లాల్ నెహ్రూ దీనికి ఐక్యరాజ్యసమితి ద్వారా పరిష్కారం చూడాలనుకున్నప్పటికి పటేల్ సైనికచర్యతో ఈ సమస్యను పరిష్కరించారని అద్వానీ కొనియాడారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- పార్టీ పదవుల్లో సగం మహిళలకు. - రాహుల్ హామీ.
వ్యాఖ్య :- *కాంగ్రెస్‌లో అసలు పదవే మహిళచేతిలో ఉంది కదా!*

వార్త :- తృతీయ ఫ్రంట్ ఎండమావే! - బీజేపీ నేత వెంకయ్య.
వ్యాఖ్య :- *ఒక్కోసారి అవే నిజమవుతాయి.*

వార్త :- ప్రభుత్వ పథకాలను ఉద్యోగులే ప్రజల్లోకి తీసుకెళ్లాలి. - మంత్రి పార్థసారధి.
వ్యాఖ్య :- *ఏం పథకాలు ఒరగబెడుతున్నారని... తీసుకెళ్లడానికి.*

వార్త :- ఇంటికో బారు... మనిషికో బీరు. - వైకాపా ఎమ్మెల్యే భూమన ధ్వజం.
వ్యాఖ్య :- *అంటే జనం స్థాయి పెరిగినట్లే కదా!*

వార్త :- గుజరాత్ మోడల్ దేశానికి పని చేయదు. - కేంద్రమంత్రి చిదంబరం.
వ్యాఖ్య :- *మనకెప్పుడూ నాగాలాండ్, మిజోరాంలే మోడల్‌గా వుండాలంటారు.*

వార్త :- నదుల వెంట నిర్మాణాలు నిషేధం. - ఉత్తరాఖండ్ ప్రభుత్వం నిర్ణయం.
వ్యాఖ్య :- *చేతులు కాలాక ఆకులు పట్టుకోవడమంటే ఇదే!*

వార్త :- విపక్షనేత హోదా ఇస్తే పార్టీలోకి వస్తా. - యడ్యూరప్ప.
వ్యాఖ్య :- *ఆ హోదా తెచ్చింది మీరే కాబట్టా?*

వార్త :- రిలయన్స్‌కు అమ్ముడుపోయిన కేంద్రం. - సీపీఐ నేత నారాయణ ధ్వజం.
వ్యాఖ్య :- *నయం... సంతోషించండి... విదేశీ కంపెనీలకు కాకుండా స్వదేశీ కంపెనీకే అమ్ముడుపోయింది.*

వార్త :- పాల కల్తీ పట్టదా? - రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీం ఆగ్రహం.
వ్యాఖ్య :- *ఈ ప్రభుత్వాలే కల్తీ కదా!*

వార్త :- ఉత్తరాఖండ్‌ను ముందే హెచ్చరించాం. - ఇస్రో ఛైర్మన్ రాధాకృష్ణన్.
వ్యాఖ్య :- *మీరెంత ముందు హెచ్చరించినా... ప్రభుత్వాల తోలు మందం తగ్గలేదుకదా!*

వార్త :- తెలంగాణపై అధిష్టానం నిర్ణయం తీసుకోలేదు. - మంత్రులతో ముఖ్యమంత్రి.
వ్యాఖ్య :- *ఈ సంవత్సరంలో నిర్ణయం ఉంటుందంటారా?*

# మాజీమావోయిస్టు నేతపై కాల్పులు

- నెల్లూరులో పట్టపగలే సంఘటన
- నెల్లూరు ఆసుపత్రి ఎదుటే కాల్పులు

మాజీమావోయిస్టు నాయకుడు, అమరవీరుల బంధుమిత్రుల కమిటీ గౌరవాధ్యక్షుడు గంటి ప్రసాద్‌పై 4వ తేదీ మధ్యాహ్నం నెల్లూరులో పట్టపగలే హత్యాయత్నం జరిగింది. గుర్తు తెలియని దుండగులు నలుగురు ఆయనపై కత్తితో దాడిచేసి మూడు రౌండ్లు కాల్పులు జరిపి పారిపోయారు. దీంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిన ఆయనకు నెల్లూరు హాస్పిటల్‌లో ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం నారాయణ ఆసుపత్రికి తరలించారు.

ఈ నెల 4వ తేదీన నెల్లూరు పురమందిరంలో విప్లవ రచయితల సంఘం ఆధ్వర్యంలో నెల్లూరుజిల్లా అమరవీరుల సంస్మరణ సభ, విరసం వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. ఈ సభకు ప్రసాద్‌తో పాటు అమరవీరుల బంధుమిత్రుల కమిటీ అధ్యక్షురాలు అంజమ్మ కూడా హాజరయ్యారు. సభ ముగిసాక భోజనం అనంతరం వీరు జిల్లా కోర్టు ఎదురుగా అరవిందనగర్‌లో వున్న నెల్లూరు హాస్పిటల్‌కు వచ్చారు. గతంలో పోలీసుల దాడిలో మరణించిన కొమరం ఆనంద్ సోదరి కామేశ్వరి ఇక్కడ క్యాన్సర్ వ్యాధికి చికిత్స పొందుతుండగా ఆమెను పరామర్శించి బయటకు వచ్చారు. మధ్యాహ్నం 3.30గంటల సమయంలో బయట టెంకాయలు కొట్టే కత్తితో పొంచివున్న ఓ దుండగుడు ప్రసాద్‌రావు మెడపై నరికి పరుగెత్తాడు. ప్రసాద్‌తో వున్న వాళ్లు అతనిని పట్టుకునేందుకు పరుగెత్తగా ఇంతలో గుర్తుతెలియని ఆగంతకులు ప్రసాద్‌రావుపై మూడు రౌండ్లు కాల్పులు జరిపి పారిపోయారు. గాయపడ్డ ప్రసాద్‌కు మొదట నెల్లూరు ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసి నారాయణ ఆసుపత్రికి తరలించారు.


కాల్పుల్లో గాయపడ్డ మాజీమావోయిస్టు గంటి ప్రసాద్

శ్రీకాకుళం జిల్లాకు చెందిన ప్రసాద్ విద్యార్థిదశ నుండే విప్లవబాట పట్టాడు. విద్యాభ్యాసం అనంతరం మావోయిస్టులలో చేరి అనేక పోరాటాలలో పాల్గొన్నాడు. ఎక్కువగా ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దుల్లో పనిచేశారు. ఆయన మీద 32కేసులున్నట్లు తెలుస్తుంది. 2011లో ఒరిస్సాలో మావోయిస్టులు కలెక్టర్ వినీత్ కృష్ణను కిడ్నాప్‌చేసి ప్రసాద్‌ను విడిపించుకున్నారు. అనారోగ్య రీత్యా ప్రసాద్ జైలు నుండి బయటకొచ్చాక మావోయిస్టు కార్యకలాపాలకు దూరంగా వుంటూ అమరవీరుల బంధుమిత్రుల కమిటీకి గౌరవాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఆయనపై దాడిని పౌరహక్కుల సంఘాల నాయకులు వరవరరావు, హరగోపాల్ ఖండించారు. ఇది పోలీసుల పనేనని గతంలో డాక్టర్ రామనాథం, పురుషోత్తం, లక్ష్మీరెడ్డి, కొమరం ఆనంద్ లాంటి వారిని ప్రభుత్వమే హత్యచేయించిందని, అలాగే ప్రసాద్ మీద కూడా దాడిచేసిందని మావోయిస్టు సానుభూతి పరులు భావిస్తున్నారు. పోలీసులే ఈ దాడికి పాల్పడివుంటే ప్రసాద్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలేవాడని, దీనివెనుక వేరే కోణాలు కూడా వుండొచ్చనేది ఇంకొందరి వాదన.

# జేసీస్ 'మిడ్‌కాన్'


సభలో ప్రసంగిస్తున్న జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

నెల్లూరు పప్పులవీధిలోని జేసీస్ భవనంలో జూన్ 30న ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన జూనియర్ ఛాంబర్ ఇంటర్‌నేషనల్ ఇండియా జోన్ 4 మిడ్‌కాన్ స్మైలీకార్నివాల్ అత్యంత వినోదభరితంగా జరిగింది. శ్రీకాకుళం నుండి సూళ్ళూరుపేట, తిరుపతి వరకు గల వివిధశాఖల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్న ఈ మధ్యంతర సదస్సు ముగ్గురు ప్రాంతీయ ఉపాధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ స్మైలీ మిడ్‌కాన్‌కు ముఖ్యఅతిథిగా జోన్ ప్రెసిడెంట్ పిఎంజి శంకర్, గౌరవ అతిథిగా జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ట్రైనీ ఐ.ఏ.ఎస్ అధికారిణి అలఘువర్షిని, ప్రత్యేక అతిథులుగా 'లాయర్' వారపత్రిక సంగ్రాహకులు తుంగా శివప్రభాత్‌రెడ్డి, నందాస్ ఛైర్మెన్ బి.నందగోపాల్ పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన అనంతరం జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ స్వరాజ్యం సాధించిన మనం సురాజ్యాన్ని సాధించాలని గాంధీజీ పేర్కొన్న మాటలను ప్రస్తావించారు. సురాజ్యమంటే అవినీతి, బంధుప్రీతి రహిత పాలన అని పేర్కొన్నారు. క్రమశిక్షణ లేని చదువు నిరర్థకమని, జేసీఐ నిర్వహిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. ట్రైనీ అధికారిణి అలఘువర్షిని మాట్లాడుతూ మన మేధోసంపత్తి ఇతర దేశాలకు వలస వెళ్ళకుండా ఉన్నప్పుడే మన దేశం అభివృద్ధి చెందుతుందని తెలుపుతూ నెల్లూరులో తాను పాల్గొన్న మొదట సమావేశం ఇదేనన్నారు. అనంతరం ముఖ్యఅతిథి మరియు జోన్ ప్రెసిడెంట్ శంకర్, శివప్రభాత్‌రెడ్డి, నందగోపాల్‌లు ప్రసంగించారు.

సదస్సు మధ్యమధ్యలో నిర్వహించిన హాస్యవల్లరి వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రతినిధులను అలరించింది. అనంతరం ముగ్గురు ప్రాంతీయ జోన్ ఉపాధ్యక్షులు బి.ఆంజనేయులు, డి.వి.నరేష్‌గుప్తా, యం.సాయిఉమాశంకర్ ఆయా ప్రాంతాల శాఖల ప్రతినిధులను సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ మిడ్‌కాన్-2013కాన్ఫరెన్స్ డైరెక్టర్‌గా పి.వి.సత్యనారాయణ, కాన్ఫరెన్స్ సెక్రటరీగా జె.రవికుమార్ వ్యవహరించగా జెసిఐ అధ్యక్షులు తవ్వా శ్రీనివాసులు, నెల్లూరు టౌన్ జేసిరేట్ ఛైర్‌పర్సన్ తవ్వా యోగావల్లి, జెసిఐ కార్యదర్శి కె.వి.సురేష్‌బాబు, ఏవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'గిరి' నాదే... బరిలో నేనే!

(2వపేజీ తరువాయి)

పార్లమెంటుకు పోసాగాకే ఆయన భార్య రాజ్యలక్ష్మి ఇక్కడ నుండి పోటీ చేస్తూ వస్తుంది. వరుసగా రెండుసార్లు గెలిచిన ఆమె 2009లో మాత్రం ఓడిపోయింది. జనార్ధన్‌రెడ్డి ఆరోగ్యం బాగాలేక పోవడం, రాజ్యలక్ష్మి ఇక ఎన్నికలలో పోటీ చేయాలనుకోకపోవడంతో వారి వారసుడిగా నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చారు. వచ్చే ఎన్నికలలో వెంకటగిరి నుండి పోటీ చేయడానికి ఆయన సిద్ధంగా వున్నారు.

అయితే మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈసారి వెంకటగిరి నుండి పోటీ చేయనున్నారనే ప్రచారం రాంకుమార్‌లో ఆందోళన కలిగిస్తున్నట్లుంది. జిల్లాలో నేదురుమల్లిని రాజకీయంగా దెబ్బకొట్టింది ఆనం సోదరులే! వాళ్లు అనుకుంటే అన్నంతపని చేయగలరు కూడా! ఇదే నేదురుమల్లి వర్గీయులను కలవరపెడుతుంది. ఎందుకైనా మంచిదని రాంకుమార్‌రెడ్డి వెంకటగిరి రాజకీయాలపై ప్రత్యేకదృష్టి పెట్టాడు. పాతవాళ్లను సమీకరించుకోవడంతో పాటు కొత్తవారిపై దృష్టి పెడుతున్నాడు. వెంకటగిరి సీటు నాదేనని చెప్పుకుంటూ, ఇంకొకరు ఇక్కడ కాలు పెట్టకుండా చేసే ప్రయత్నాలలో నిమగ్నమైవున్నాడు.

# పల్లెల్లో ఓట్ల పండుగ

(2వపేజీ తరువాయి)

ప్రకటించివున్నారు. కాబట్టి తమ తమ నియోజకవర్గాలలో ఎక్కువసంఖ్యలో పంచాయితీలను గెలిపించుకునే బాధ్యత ఇన్‌ఛార్జ్‌ల మీదే పడబోతుంది. రేపు అసెంబ్లీ టిక్కెట్లమీద వీళ్ల ఆశలు సజీవంగా వుండాలంటే పంచాయితీలలో పోరాటం చేయక తప్పదు. ఈ దిశలో అసెంబ్లీ టిక్కెట్లు ఆశిస్తున్న నాయకులకు కొంత చేతిచిలుం వదలక తప్పదు. ఇక కాంగ్రెస్, తెలుగుదేశంలను చూస్తే సహకార ఎన్నికలలో అనుసరించిన మ్యాచ్‌ఫిక్సింగ్ పాలసీనే అనుసరించబోతున్నాయి. పంచాయితీ ఎన్నికలలో కూడా పార్టీల గుర్తులు ఎలాగూ లేవుకాబట్టి గ్రామాలలో తెలుగుదేశం, కాంగ్రెస్‌వర్గాలు కలిసే ఉమ్మడి అభ్యర్థులను పెట్టబోతున్నాయి. మొన్న సహకార ఎన్నికలలో కాంగ్రెస్ పోటీచేసిన చోట ఈసారి తెలుగుదేశం, ఈ పార్టీ పోటీ చేసిన చోట కాంగ్రెస్‌లు పరస్పర అవగాహనతో పోటీచేయబోతున్నాయి. అధికార కాంగ్రెస్‌పార్టీ సహకార ఎన్నికల్లో లాగానే పంచాయితీలలో కూడా అత్యధిక స్థానాలు చేజిక్కించుకుని తమ పట్టును నిలుపుకునే ప్రయత్నాలలోవుంది.

# పంచాయితీకి పచ్చజెండా

- అమల్లోకి ఎన్నికల కోడ్
- 931 పంచాయితీలు, 8,834 వార్డులకు ఎన్నికలు
- 9 నుంచి నామినేషన్లు
- 23న కావలి, ఆత్మకూరు డివిజన్లలో పోలింగ్
- 27న నెల్లూరు, 31న నాయుడుపేట, గూడూరు డివిజన్లలో

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గ్రామపంచాయితీ ఎన్నికల నిర్వహణకు నగరామోగింది. ఎన్నికల షెడ్యూలును బుధవారం ఎన్నికల సంఘం హైదరాబాదులో ప్రకటించింది. ఎన్నికల కోడ్ కూడా అమల్లోకి వచ్చింది. జిల్లాలో 940గ్రామ పంచాయితీలు ఉండగా తొమ్మిది గ్రామ పంచాయితీలను వెంకటగిరి పురపాలక సంఘంలో విలీనం చేస్తూ మంగళవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఈనెల 23, 27, 31తేదీల్లో జిల్లాలో 931పంచాయితీలకే ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో 39 మేజర్ గ్రామపంచాయితీలు కాగా, 892 మైనర్ గ్రామపంచాయతీలుగా ఉన్నాయి.

నెల్లూరు జిల్లాలో మూడు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 23, 27, 31తేదీల్లో మొత్తం 5రెవెన్యూ డివిజన్లలోని పంచాయితీల వార్డులకు ఎన్నికలు జరుగుతాయి. సర్పంచులకు, వార్డు సభ్యులకు నేరుగా ఉపసర్పంచులకు పరోక్షపద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి. ఫలితాలు అదేరోజు వెల్లడిస్తారు. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుంది. జూలై 9 నుంచి 13వతేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, జూలై 14న నామినేషన్ల పరిశీలన, జూలై 15న అభ్యంతరాల స్వీకరణ, జూలై 16న అభ్యంతరాలు పరిష్కారం, జూలై 17 మధ్యాహ్నం 3గం॥ల వరకు ఉపసంహరణ, సాయంత్రం 5గం॥లకు తుది జాబితా, జూలై 23న కావలి, ఆత్మకూరు డివిజన్లలో పోలింగ్. జూలై 27న నెల్లూరు డివిజన్లలో పోలింగ్. జూలై 31న నాయుడుపేట, గూడూరు డివిజన్లలో పోలింగ్ జరుగుతుంది.


**NELLORE CLUB**
దర్గామిట్ట, నెల్లూరు-524 003.
ఫోన్: 0861 - 2330053, 2336162.

క్లబ్బు యొక్క అత్యవసర **సర్వసభ్య సమావేశం** జూలై 14వ తేదీ ఆదివారం జరుగును. మెంబర్లు హాజరుకావలసినదిగా కోరుచున్నాను.
సమయం: ఉ॥ 10.00 గం.లకు
విందు: మ॥ 12.30గం.లకు
ఐ.డి కార్డు తప్పక తీసికొని రావలెను.
- ఏ.వి.కృష్ణారెడ్డి, కేర్‌టేకర్



ఇంటర్నేషనల్ మ్యాజిక్ అకాడమీ ట్రస్టు వారు ఇటీవల బెంగుళూరులో నిర్వహించిన 'మాయామాయా-2013' ఇంటర్నేషనల్ మ్యాజిక్ కన్వెన్షన్ కార్యక్రమంలో నెల్లూరుకు చెందిన ప్రముఖ సీనియర్ మెజీషియన్ ఉషా కృష్ణమూర్తిని సత్కరిస్తున్న సూర్యాస్ మ్యాజిక్ వరల్డ్ వైస్‌ప్రెసిడెంట్ తిరునావుక్కరుసు, జాదూసామ్రాట్ నింబాల్కర్


**ఫంగస్, చేపల**
రైతులకు గొప్ప అవకాశం
**చేపల మేత** 1 Kg. రూ. 22
(పెల్లెట్) ప్రొటీన్ 23%
జాబ్‌వర్క్ కూడా చేయబడును
**గోల్డెన్ ఫీడ్స్** పెద్దపడుగుపాడు నెల్లూరు.
సం. 08622-258596
9440279762



**భవనము బాడుగకు కలదు**
నెల్లూరు నగరం దర్గామిట్ట, సరస్వతీనగర్‌లోని జె.కె.రెడ్డి గారి ఇంటి ప్రక్కవీధిలో 6 అపార్ట్‌మెంట్లు కలిగిన భవనము అద్దెకు కలదు. బ్యాంకులు, కార్యాలయాలకు అనువైనది.
ఆసక్తికలవారు దిగువ నంబర్లనందు సంప్రదించగలరు.
☎: 0861 - 2323270, సెల్: 94402 78444

# నెల్లూరు కబుర్లు



## కొత్త కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

జిల్లాకలెక్టర్‌గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.శ్రీకాంత్‌ను మంగళవారం ఆయన కార్యాలయంలో జిల్లా ఉన్నతాధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పాత కలెక్టర్ శ్రీధర్‌తో పాటు, సంయుక్తకలెక్టర్ బి.లక్ష్మీకాంతం, అదనపు సంయుక్త కలెక్టర్ సి. హెచ్. పెంచలరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.రామిరెడ్డి, ఆర్డీవోలు మాధవీలత, సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి, డ్వామా పి.డి గౌతమి, డిఆర్‌డిఏ పిడి వెంకటసుబ్బయ్య, సాంఘికసంక్షేమశాఖ డిడి విశ్వమోహన్‌రెడ్డి, డిఎస్‌ఓ ఉమామహేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి సోమయ్య, బి.సి. కార్పొరేషన్ ఇడి కోటేశ్వరరావు, మెప్మా పిడి కమలకుమారి, ఐటిడిఏ పిఓ వెంకటేశ్వర్లు, విఆర్‌ఓల సంఘం ఆంధ్రప్రాంత అధ్యక్షుడు పంటా అశోక్‌కుమార్‌రెడ్డి తదితరులు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకునే ముందు శ్రీకాంత్ రంగనాథస్వామిని దర్శించి పూజలు నిర్వహించారు. అలాగే పలు స్వచ్ఛంధ, ప్రజాసంఘాల వాళ్లు కూడా తొలిరోజే కలెక్టర్‌ను కలిసి అభినందలతో పాటు తమ సమస్యలు కూడా చెప్పుకున్నారు.



ఈ నెల 3వ తేదీన నెల్లూరులోని చైల్డ్ అండ్ పోలీస్(క్యాప్) ప్రాజెక్ట్‌ను సందర్శించి, అక్కడ చదువుకుంటున్న చిన్నారులకు స్కూలు బ్యాగులు అందజేస్తున్న గుంటూరు రేంజ్ ఐజి సునీల్‌కుమార్, పక్కన బదిలీ అయిన జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్

## ఎర్రన్నలతో వివేకా



నెల్లూరురూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మొన్నొక రోజు సిపియం కార్యాలయంకు వచ్చి నేతలతో మాటామంతీ, కుశల ప్రశ్నలతో గడిపారు. సిపియం సీనియర్ నాయకుడు జక్కా వెంకయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా జక్కా వెంకయ్యే వివేకాతో చీపురుకట్ట వాసుల ఇళ్ళను కూల్చడం, వేరే ప్రాంతాలకు తరలించడం భావ్యంకాదని వివరించారు. వివేకా మాట్లాడుతూ స్టేడియం, పార్కు నిర్మించనున్న ప్రాంతాల్లో విలువైన స్థలాలు చూపిస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్, నగర కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంపత్‌కు మళ్ళీ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు

నెల్లూరు నగర మునిసిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జి కమీషనర్‌గా సంపత్ కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. కమీషనర్ జాన్‌శ్యాంసన్ అనారోగ్యంతో ఈనెల 15వతేదీ వరకు మెడికల్ లీవ్‌పై వెళ్ళారు. ఈ క్రమంలో మునిసిపల్ ఇంజనీర్ సంపత్‌కుమార్‌ను ఇన్‌ఛార్జిగా నియమించారు.

## పెరిగిన విజయ పాలు

విజయపాల ధర సోమవారం లీటరుకు రెండు రూపాయలు పెరిగింది. నెల్లూరుజిల్లా పాలఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి (విజయడైయిరీ) పాల విక్రయధరలను పెంచినట్లు డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. లీటరుపాలపై 2రూ॥లు పెంచుతున్నట్లు తెలిపారు. గ్రామీణ పాలఉత్పత్తిదారుల నుంచి సేకరించే పాలకొనుగోలు ధరలను లీటరుకు 4 రూ॥లు పెంచినట్లు తెలిపారు. పాలను శుద్ధిచేసే ప్రక్రియకు సంబంధించిన డీజిల్, విద్యుత్తు ఖర్చులు పెరిగి సంస్థకు భారంకావడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ ధరలు జూలైనెల 1వతేదీ నుండి అమలులోకి వచ్చాయి నెల్లూరు, కావలి, దుత్తలూరు, వెంకటగిరి, ఆదూరుపల్లి, నెల్లూరుపాళెం, దొరవారిసత్రంలోని పాలశీతలీకరణ కేంద్రాల ద్వారా సేకరిస్తున్న పాలధరలు కూడా పెంచినట్లు తెలిపారు. గేదెపాలు కిలో వెన్నకు 430 నుంచి 440, ఆవు పాలకు 160 నుంచి 170లకు పెంచుతున్నట్లు తెలిపారు.

## నెల్లూరులో ట్రైనీ కలెక్టర్




నెల్లూరుజిల్లాలో సంవత్సరంపాటు శిక్షణపొందేందుకు తమిళనాడు రాష్ట్రానికి చెందిన అసిస్టెంట్ కలెక్టర్ అళగవర్షిని జిల్లా కలెక్టరేట్‌కు ఇటీవల వచ్చారు. అళగవర్షిణి యుపిఎస్‌సిలో ఐఎఎస్‌గా ఎంపికై శిక్షణ పొందుతున్నారు. శిక్షణలో భాగంగా ఈమెను మన రాష్ట్రానికి కేటాయించడంతో రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరుజిల్లాలో శిక్షణకు కేటాయించింది. ఈ సంవత్సర కాలంలో ఈమె అన్ని ప్రభుత్వశాఖల్లో జరిగే విధి విధానాలపై శిక్షణ పొందుతారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతంను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు.

## కమనీయం కలియుగదైవం కల్యాణం



నెల్లూరు ఉస్మాన్‌సాహెబ్‌పేట కోదండరామపురంలో జూన్ 30న సింహపురి గోవిందమాల కమిటీ, కనకదుర్గ సేవాసమితి, కొలపర్తి రమేష్‌బాబు మిత్రమండలి సంయుక్త నిర్వహణలో శ్రీ వెంకటేశ్వరుని కల్యాణం కమనీయంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవమూర్తులను వేదికపై కొలువుదీర్చి వివిధ వర్ణాల పుష్పాలు, ఆభరణాలతో అర్చకస్వాములు అలంకరించగా వేదపండితులు వేదగిరి ఫణిశర్మ విష్వక్సేనారాధాన, పుణ్యాహవచనం తదితరాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి కల్యాణం తిలకించిన భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. తదుపరి కల్యాణఅక్షింతలు, తీర్థప్రసాదాలు భక్తులకు పంచిపెట్టారు. శేగు కుమారస్వామి, శేఖర్‌బాబు, శేగు షణ్ముగరావులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఎన్నిసార్లు చూసినా తనివితీరని శ్రీ వెంకటేశ్వర కల్యాణం నెల్లూరుసీమలో భక్తులు తరచూ వివిధ ప్రదేశాలలో నిర్వహిస్తుండడం విశేషమే.

## వంకి పెంచలయ్యకు డాక్టరేట్



నెల్లూరుజిల్లా గూడూరు సమీపంలో ఉన్న ఆదిశంకర విద్యాసంస్థల ఛైర్మెన్ వంకి పెంచలయ్యకు తిరుపతి ఎస్వీ విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రదానంచేశారు. పెంచలయ్య ఫ్యాక్షనిజం అండ్ హ్యూమన్ రైట్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై అధ్యాయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ మేరకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ వి.సుధాకర్ ఉత్తర్వులు జారీచేశారు. ఆచార్య కె.శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో ఈ పరిశీలన చేయడం జరిగింది. వంకి పెంచలయ్యకు డాక్టరేట్ ప్రదానం చేయడం పట్ల ఆదిశంకర విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది, స్నేహితులు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు, హర్షం వ్యక్తంచేశారు.

## రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌గా రాఘవేంద్రషెట్టి



రోటరీక్లబ్ నెల్లూరుజిల్లా మాజీ అధ్యక్షుడు రోటరీ కార్యదర్శి ఎస్.రాఘవేంద్రషెట్టిని అసిస్టెంట్ గవర్నర్‌గా నియమించినట్లు జిల్లా రోటరీక్లబ్ గవర్నర్ ఆర్.గోపీ నాథ్ తెలిపారు. జూలైనెల 1వతేదీ నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాఘవేంద్రషెట్టి మాట్లాడుతూ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. గతంలో రోటరీక్లబ్ అధ్యక్షులుగా ఆయన ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహించి వుండడం విశేషం.

## డా॥బిందుమీనన్ సేవలు ప్రశంసనీయం



ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బిందుమీనన్ సేవలు ప్రశంసనీయమని నెల్లూరు జిల్లా పాతఎస్పీ బివి రమణ కుమార్ కొనియాడారు. పేదలకు తనవంతు వైద్య సేవలందిస్తున్న బిందు మీనన్‌కు డాక్టర్స్ డే సందర్భంగా ప్రగతి ఛారిటీస్ న్యూరాలజీ సర్వీసెస్ ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును సోమవారం నగరంలోని ఉమేష్‌చంద్ర మెమోరియల్ కాన్ఫరెన్స్‌హాలులో జిల్లా ఎస్పీ రమణకుమార్ చేతులమీదుగా డా॥బిందు మీనన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ఛారిటీస్ నిర్వాహకులు వి.సుశీల, శిరీష్, నెల్లూరు నగర, రూరల్, ఆత్మకూరు డిఎస్పీలు పి.వెంకటనాథ్‌రెడ్డి, కె.బాలవెంకటేశ్వరరావు, రాజమహేంద్ర నాయక్, స్పెషల్ బ్రాంచ్, సిసియస్, మహిళా ఇన్‌స్పెక్టర్లు వై.జయరామసుబ్బారెడ్డి, పి.వీరాంజనేయరెడ్డి, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న రాష్ట్రాలతో పెద్ద ప్రయోజనాలు



నెల్లూరు మినీబైపాస్‌లోని బిజెపి జిల్లా కార్యాలయంలో జూన్30న విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ సమైక్యాంధ్ర జేఏసీ విద్యార్థులు సంతాపసభల్లో పాల్గొనడానికి వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి వినతిపత్రం అందించడానికి వచ్చి ప్రవర్తించిన తీరును నిరసించారు. సంతాపసభలనే సంగ... రచి ప్రచార ఆర్భాటం కోసమే వారు అలా చేసారని, సమైక్యాంధ్ర పేరుతో సంచలనాలు సృష్టించాలంటే వేరే విధంగా చెయ్యొచ్చని పేర్కొన్నారు. కావాలంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి టిడిపి నాయకుల ఇళ్ళ ఎదుట ధర్నా చేయొచ్చన్నారు. ఆనాడు అన్ని రాజకీయ కుటుంబాలు జైఆంధ్ర ఉద్యమంలో పాల్గొంటే ఒక్క ఆనం కుటుంబం మాత్రమే వ్యతిరేకించిందని గుర్తుచేసారు. అభివృద్ధి సాధించడానికి చిన్న రాష్ట్రాల ఏర్పాటు అవసరమని తమ పార్టీ భావిస్తోందని, పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రాన్ని విడగొట్టడంలో తప్పేముందన్నారు. సమావేశంలో చిలకపాటి శ్రీనివాసులు, దాసరి ప్రసాద్, మారుబోయిన శ్రీనివాసులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుగు రామకృష్ణకు అంతర్జాతీయ పురస్కారం

నెల్లూరు నగరానికి చెందిన ప్రముఖకవి పెరుగురామకృష్ణకు అంతర్జాతీయ మైఖేల్ మధుసూదనదత్తా అవార్డు లభించింది. దత్తా 140వ వర్ధంతి సందర్భంగా గతనెల 29న కలకత్తా యూనివర్శిటీలోని దర్బంగాహాలులో సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. పెరుగు రామకృష్ణ రచించిన ఆంగ్ల కవిత్వ అనువాద గ్రంథం ఫ్లెమింగో అండ్ అదర్ పోయమ్స్ ప్రశంసలు సంపాదించుకుంది. అనంతరం పెరుగు రామకృష్ణ అంతర్జాతీయ అవార్డును బెంగాల్ మాజీగవర్నర్ శ్యామకుమార్‌సేన్ చేతులమీదుగా అందుకున్నారు.

PDF Compressor Free Version





ఈ నెల 3వ తేదీన నెల్లూరులోని కలెక్టరేట్ కార్యాలయంలో నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.శ్రీకాంత్‌ను కలసి శుభాకాంక్షలు తెలుపుతున్న కావలి, వెంకటగిరి శాసనసభ్యులు బీద మస్తాన్‌రావు, కురుగొండ్ల రామకృష్ణ

# శ్రీసిటీలో ట్రిపుల్ ఐటీ తరగతులు



భవననిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఐటీ బృందం


సింహపురి సమాచారం

నెల్లూరుజిల్లా తడలోని శ్రీ సిటీలో ప్రత్యేక ఆర్థిక మండలిలో ట్రిపుల్ ఐటీ తరగతులను ఈ ఏడాది నుంచి ప్రారంభించనున్నట్లు కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ సంచాలకులు అశోక్ మిశ్రా తెలిపారు. శ్రీసిటీలో ట్రిపుల్ ఐటీ కళాశాల భవన నిర్మాణానికి ఎంపికచేసిన స్థలాన్ని సోమవారం ట్రిపుల్ ఐటీ (కాంచీపురం) సంచాలకులు జ్ఞానమూర్తి, రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ ఎస్ఈ శివకుమార్, రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్తసంచాలకులు బి.సూర్యుడుతో కూడిన బృందం పరిశీలించింది. కళాశాల భవన నిర్మాణానికి సమయం పడుతున్నందున సొంత భవన నిర్మాణం జరిగే వరకు శ్రీసిటీలో ఇటీవల ఏర్పాటుచేసిన చెన్నై బిజినెస్ స్కూల్‌లో తరగతులను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. అశోక్‌మిశ్రా మాట్లాడుతూ ఇక్కడ వసతులపై నివేదికను త్వరలో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి అందజేస్తామన్నారు. ఈ బృందానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవిసన్నారెడ్డి స్వాగతం పలికారు.

## • నెల్లూరులో మరో ఫైనాన్స్ మోసం
# 'మైల్యాండ్స్' ముంచింది

నీతికి నిలబడి నిజాయితీగా పదరా... ముందుకు పదరా... అన్నాడు ఆనాడు ఒక సినీకవి. అవినీతికి పాల్పడి బలాదూరుగా సుఖపడరా సోదరా అంటున్నాడు నేటి నగటుజీవి. నీతి, నిజాయితీ అన్నవి నేటిసమాజంలో రద్దయిపోయిన మౌలిక సూత్రాలు, దేనికీ పనికిరాని చిరిగిపోయిన పత్రాలు. అవి వున్నాయని భ్రమపడే కొద్ది మందిని తమ మాయమాటలతో బుట్టలో పడేసి టోకరా కొడుతున్న ప్రబుద్ధుల నైజాలు చిత్రాతి చిత్రాలు. రోజుకొక సంఘటన జరుగుతున్నా ఆశ సన్నగిల్లక నమ్మకంగా తమ డబ్బుని అటువంటి కేటుగాళ్ళ చేతుల్లో పోసి మోసపోతున్న అమాయకులు కోకొల్లలు.

విషయానికొస్తే వరద రాజయ్య, సీహెచ్ రవిశంకర్, ఆశ అనే ముగ్గురు కలసి నెల్లూరు సుబేదారుపేటలో మైలాండ్స్ ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను ప్రారంభించి రోజుకు 10చొప్పున 12నెలలకు 3600 చెల్లిస్తే దానికి 300కలిపి 3900ఇస్తామని ప్రచారం చేసారు. 12, 16, 18, 36, 60నెలలవారీగా ప్లాన్‌లను సిద్ధంచేసి కరపత్రాలు పంచిపెట్టారు. ఏకమొత్తంరూపంలో 50వేల నుంచి 2లక్షల వరకు భీమాసౌకర్యాన్ని కల్పిస్తామని పేర్కొన్నారు. ఇకనేం జిల్లా నలుమూలల నుంచి అమాయకులు 1000మంది దాకా దాదాపు 2కోట్లు ఆ సంస్థలో కట్టారు. బాండ్ల కాలపరిమితి ముగిసిన ఖాతాదారులు నగదు కోసం మైలాండ్స్ కార్యాలయం దగ్గరకు వెళితే అక్కడ ఎవరూలేరు. వీరికి నమ్మకంగా వుండేందుకు మైలాండ్ టోకరాగాళ్ళు కొన్నామని చెప్పివున్న దక్కిలి మండలం వెంబులూరులో సర్వేనెం. 365/1లో 68.33ఎకరాల పొలం కోసం అక్కడకు వెళితే దానిని ఎప్పుడో అమ్ముకొని వెళ్ళినట్లు తెలిసింది. దీంతో దిక్కు తెలియని బాధితులు ఈనెల 1న జిల్లా ఎస్పీ రమణకుమార్‌ను కలిసి తమ దీనస్థితిని వెలిబుచ్చి న్యాయం చెయ్యమన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరుద్దాం. మోసాలకు గురికాకుండా మన ఆశ్యాశను చంపేద్దాం.



## కామాలే కాని...
# ఫుల్‌స్టాప్‌లేని విద్యుత్‌కోతలు
• కొలిక్కిరాని విద్యుత్ సంక్షోభం

కరెంటు కోత... కరెంటుకోత... అబ్బబ్బా ఉక్కపోత అనుకోకుండా విద్యుత్‌సరఫరా కొద్దిరోజులే అయ్యింది. కాని మళ్ళీ విద్యుత్‌కోత మొదలయ్యింది. రాష్ట్రంలో వర్షాలు బాగాపడి ప్రధాన జలాశయాలు నీటితో కళకళలాడుతున్నా ఈ విద్యుత్ కోత ఏమిటో అంతుపట్టని రహస్యంలాగుంది. జూన్ 29నుంచి ఇంతకుముందు ఏఏ వేళల్లో కోత వుండిందో అది అమలవుతోంది. ఇదేమిటయ్యా అనడిగితే ట్రాన్స్‌కో అధికారులు థర్మల్ విద్యుత్ కేంద్రంలో రెండు యూనిట్లలో సాంకేతిక లోపం కారణమని చెబుతున్నారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9 నుంచి 11గంటల వరకు, పట్టణాల్లో ఉదయం 8 నుంచి 11గంటల వరకు సాయంత్రం 2 నుంచి 5గంటల వరకు కోతల వేళలను అమలు చేస్తున్నారు. ఉష్ణోగ్రతలు తగ్గకపోవడం, మబ్బులు కమ్మినట్టుండినా ఎండతీవ్రతతో ఉక్కపోత ప్రజలను చంపేస్తుంది. అటు బయటకు రాలేక, ఇంట్లో కరెంటు లేకపోవడంతో ఊపిరాడక ఒత్తిడికిలోనవుతున్నారు. ట్రాన్స్‌కో ఎస్ఈ నందకుమార్ మాత్రం ఇటీవల విద్యుత్ వినియోగం పెరగడం, విజయవాడ థర్మల్ విద్యుత్‌కేంద్రంలోని రెండు యూనిట్లలో సాంకేతిక లోపంవల్ల కోత తప్పలేదని చెబుతున్నారు. ఈ కష్టాలు ఎన్నాళ్ళో ఎన్నేళ్ళో! భరించక తప్పదు మరి.

అమ్మ ఫర్నిచర్ మాల్
మినిబైపాస్‌రోడ్, నెల్లూరు.
• సరికొత్త ప్రపంచస్థాయి మోడల్స్
• ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్
ఫైనాన్స్ సదుపాయము, ఆదివారం షాపు గలదు.

శుభాకాంక్షలు



సమర్థతకు సత్కారం
లండన్ హౌస్ ఆఫ్ పార్లమెంటులో
జీవిత సాఫల్య పురస్కారం

ఆకాశమే హద్దుగా
అప్రతిహతంగా ఎదుగుతున్న
అసమాన వ్యక్తి
వైద్యరంగంలో ఎదురులేని శక్తి
డా॥ సి.యం.కె.రెడ్డి గారు
బ్రిటీష్ సౌత్ ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారిచే
లండన్ హౌస్ ఆఫ్ పార్లమెంటులో
జీవితసాఫల్య పురస్కారం అందుకుని
నెల్లూరుజిల్లాకే గర్వకారణంగా నిలిచిన
ఆనంద సమయంలో
మా శుభాకాంక్షలు.



## కదంబం

# వర్షం రావచ్చు!

ఆశారాజు
హైదరాబాద్, 93923 02245.

ఈ రోజు వర్షంరావచ్చు!
వారం నుండి మబ్బులు భయపెడుతున్నాయి
మూడురోజులక్రితం గాలి సగమాగింది
ఒక తెల్లవారుజామున ఉరుములు నిద్రలేపాయి
ఇప్పుడు ఆకాశం దయగా మారింది
ఈరోజు వర్షంరావచ్చు!

నెలరోజుల నుండి ఎండపులి తిరిగింది
దయ్యాల్లా వడగాడ్పులు వెంటబడ్డాయి
నీడ చల్లగా లేదు, నీరూ చల్లగా లేదు
నిప్పుల పక్కన నిద్రరాక రాత్రుళ్ళు గడిపాం
నిన్న మొన్నటి నుండి వాన వాసనొస్తుంది
ఈరోజు తప్పకుండా వర్షంరావచ్చు!

ఆనందంతో చేయి చాపినట్టు
పువ్వులకోసం బుట్టను తెరిచిపెట్టినట్టు
అన్నం కోసం పళ్ళెం జరిపినట్టు
రాలే వాన చినుకుల కోసం
భూమి ఎదురు చూస్తోంది
మనిషిని బతికించడానికి
ప్రకృతిని నవ్వించడానికి
ఈరోజు నుండి వర్షాలు రావచ్చు!


## : ఉద్యోగ విరమణ :

### కరేటి దామోదరరెడ్డి



రహదారులు, భవనాలశాఖలో 33 సం॥లు కష్టపడి పనిచేసి వృత్తినే దైవంగా భావించి, నీతివిజాయితీలతో విశిష్ట సేవలందించి అధికార, అనధికారుల ప్రశంసలు పొందిన కరేటి దామోదరరెడ్డి జూన్ 30వతేదీన పదవీవిరమణ చేశారు.

### ఎస్.తిరుపయ్య



విధి నిర్వహణలో సేవాభావంతో పనిచేసి ఎపిఎస్ఎఫ్‌సిలో సీనియర్ బ్రాంచి మేనేజర్‌గా ఎనలేని కృషితో ఎందరికో స్ఫూర్తి ప్రేరణ నింపి ఎంతో మంది ఔత్సాహికుల అభివృద్ధికి తోడ్పడి అందరి మన్ననలు అందుకున్న ఎస్.తిరుపయ్య జూన్ 30న ఉద్యోగవిరమణ చేశారు.

### యస్.చలపతి


వృత్తినే దైవంగా భావించి 36సం॥ల పాటు ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్‌లో విశిష్ట సేవలందించి, అందరి అభిమానపాత్రుడైన యస్.చలపతి జూన్ 30న ఉద్యోగవిరమణ చేయడం జరిగింది.

### పసుపులేటి సాంబశివరావు



రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ డిపార్ట్‌మెంట్‌లో 31సం॥లు విధి నిర్వహణలో అంకితభావంతో, క్రమశిక్షణతో పనిచేసిన పసుపులేటి సాంబశివరావు జూన్ 30వతేదీన నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ చేశారు.

### కన్నేపల్లి గోవిందరాజు



రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ డిపార్ట్‌మెంట్‌లో 29సం॥లు విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేసి అందరి పొగడ్తలు అందుకున్న కన్నేపల్లి గోవిందరాజు జూన్ 30వతేదీన కావలి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ చేశారు.

విధి నిర్వహణలో ఎంతో మంచిపేరును పొంది సుదీర్ఘకాలంగా తమ వృత్తితో తమ ...ందితో అనుబంధాన్ని పెంచుకుని ఉద్యోగ విరమణచేసిన ...ందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా వుండాలని ఆకాంక్షిస్తూ "లాయర్" అభినందనలు.

# పార్లమెంటు హాల్‌లో ఆంధ్రానేతలకు అభినందనసభ

**గల్పిక**

అది న్యూఢిల్లీలోని పార్లమెంటు భవనం. సెంట్రల్‌హాల్‌లో ఆరోజు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. స్టేజీమీద "ఉత్తరాఖండ్ వరద వీరులకు అభినందనసభ" అనే ఫ్లెక్సీ బ్యానర్ వుంది. ప్రధాని మన్మోహన్‌సింగ్, యూపిఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ, బీజేపీ అగ్రనేత అద్వానీ, లోక్‌సభస్పీకర్ మీరాకుమార్‌లు వేదికపై కూర్చున్నారు. ఇక కేంద్రమంత్రులు, అన్ని పార్టీల ఎంపీలు తమకు కేటాయించిన సీట్లలో కూర్చున్నారు. స్పీకర్ మీరాకుమార్ సభను ప్రారంభిస్తూ... ఉత్తరాఖండ్ వరదలు మనల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసాయి. ఇంతపెద్ద సంఖ్యలో మరణాలు సంభవించడం బాధ కలిగిస్తుంది. ఇంతటి వరదల్లో కూడా బాధితులకు మనోధైర్యం కల్పించిన వారిని మనం ప్రత్యేకంగా సత్కరించుకోవాల్సివుంది... అని చెప్పి, ఇప్పుడు అద్వానీ మాట్లాడుతారని చెప్పి కూర్చుంది. అద్వానీ లేచి... రాజకీయాల్లో సంక్షోభాలెప్పుడొస్తాయో, దేశంలో వరదలు ఎప్పుడొస్తాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది. అయితే పార్టీలలో సంక్షోభం రాజీ ప్రయత్నాలతో సమసిపోతుంది. కాని వరదలు రాజీపడవు. ఈ వరదల్లో బాధితులను ఆదుకున్నవారికి ఇక్కడ సత్కారకార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం అని చెప్పి కూర్చున్నాడు. తర్వాత ప్రధానిని మాట్లాడాల్సిందిగా స్పీకర్ మీరాకుమార్ కోరింది. మన్మోహన్‌సింగ్ మైకును పట్టుకుని మాట్లాడమంటారా... అన్నట్లు సోనియాగాంధీ వైపు చూసాడు. మాట్లాడమన్నట్లు ఆమె కళ్ళతోనే సైగచేసింది. నా ప్రభుత్వంలో లక్షలకోట్ల కుంభకోణాలు వెలుగులోకి వచ్చినప్పుడు కూడా నాకు ఏమంత బాధ అనిపించలేదు. కాని ఉత్తరాఖండ్ వరదల బీభత్సాన్ని చూసి భలే బాధేసిందని చెప్పి కన్నీళ్ళు తుడుచుకుంటూ కూర్చున్నాడు. తర్వాత స్పీకర్ మీరాకుమార్ లేచి... ఇప్పుడు వరదల్లో యాత్రికులకు మనోధైర్యం అందజేసిన వారిని మన్మోహన్‌సింగ్, సోనియాగాంధీ, అద్వానీలు కలిసి సత్కరిస్తారని ప్రకటించింది. ఆ ప్రకటన వినగానే... గుజరాత్ సీఎం నరేంద్ర మోడీ, ఉత్తరాఖండ్ సీఎం విజయ్‌బహుగుణ, ఆర్మీచీఫ్ బిక్రంసింగ్, వాయుసేన చీఫ్ దుబే, వరదల్లో సహాయక చర్యలు చేపట్టిన ఆర్మీ సిబ్బంది ఎవరికివాళ్ళు సన్మానానికి రెడీ అయ్యారు. స్పీకర్ మొదటి పేరు చదివింది. తెలుగుదేశం ఎంపీ రమేష్‌రాథోడ్... అందరిలో ఆశ్చర్యం. ఆ ఆశ్చర్యం నుండి తేరుకునే లోపే రమేష్‌రాథోడ్ వేదికనెక్కడం, అగ్రనేతలు ఆయనకు శాలువాకప్పి సత్కరించడం జరిగిపోయింది. ఆ తర్వాత వరుసగా కేంద్రమంత్రి బలరాం నాయక్, ఎంపీ వి. హెచ్. హనుమంతరావు, తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడులను పిలవడం, వారిని ఘనంగా సన్మానించడం జరిగిపోయింది. తమ పేర్లు చివరలో పిలిచి భారతరత్న వంటి అవార్డులతో ఘనంగా సత్కరిస్తారేమోనని నరేంద్ర మోడీ, విజయబహుగుణ, బిక్రంసింగ్, దుబేలు ఎదురుచూస్తున్నారు. ఇంతలో ఈ కార్యక్రమం ఇంతటితో ముగిసిందని స్పీకర్ ప్రకటించింది. దాంతో వీళ్లు హతాశులయ్యారు. తీవ్ర నిరాశ చెందారు. నరేంద్ర మోడీ తన ఆవేశాన్ని ఆపుకోలేక... వరద బాధితులను నిజంగా ఆదుకున్నది మన సైన్యం... కాస్తోకూస్తో మా రాష్ట్రాల యాత్రికులను మేం కాపాడుకున్నాం. సన్మానం చేస్తే గిస్తే సైన్యానికి చేయాలి, లేదంటే మాకన్నా చేయాలి... వీళ్లు ఏం పొడిచారని ఈ సన్మానాలు చేసారని ప్రధానిని, సోనియాని, స్పీకర్‌ను నిలదీసాడు. అప్పుడు సోనియా ఆగ్రహంతో... మోడీజీ మీ అధికప్రసంగం అక్కడితో ఆపండి... అంతకుమించి ఒక్కమాట మాట్లాడినా బాగుండదు. వారేంటో, వారి విలువేంటో తెలియక మీరు మాట్లాడుతున్నారు. వారు చేసిన పని విలువ ఏంటో తెలిస్తే ఈ విధంగా వీళ్లను చులకనచేస్తూ మాట్లాడరు... అంటూ అప్పటికప్పుడు అక్కడ స్క్రీన్, ప్రొజెక్టర్ ఏర్పాటు చేయించింది. ప్రొజెక్టర్ ఆన్ చేయడంతో స్క్రీన్ మీద సినిమాలాగా ఓ మినీస్టోరీ మొదలయ్యింది.

అది ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ ఎయిర్‌పోర్ట్. రెండు విమానాలు ఆగివున్నాయి. ఒక విమానానికి తెలుగుదేశం జెండా, ఇంకో విమానానికి కాంగ్రెస్ జెండా కట్టివుంది. తెలుగుదేశం విమానం ముందు చంద్రబాబునాయుడు, ఎంపీ రమేష్‌రాథోడ్ నిలబడి... తెలుగు యాత్రికులారా... రండి... రండి... మా విమానమెక్కండి... రెండు గంటల్లో మిమ్మల్ని హైదరాబాద్‌లో దించుతాం... మా విమానంలో మీకు భోజనం కూడా ఫ్రీ అని అరుస్తున్నారు. అది చూసి కాంగ్రెస్ విమానం వద్ద వున్న బలరాం నాయక్, వి. హెచ్.హనుమంతురావులు... తెలుగుయాత్రికులకు బంపర్ ఆఫర్... వాళ్ల విమానమెక్కితే నేరుగా హైదరాబాద్‌కే తీసుకుపోతారు... మా విమానం ఎక్కితే ఢిల్లీ కూడా చూపించి సోనియాగాంధీతో ఫోటో తీయిస్తాం... భోజనమేకాదు, టీ, టిఫిన్ కూడా ఫ్రీ... మా విమానమెక్కిన వారికే 'బంగారుతల్లి' పథకం వర్తిస్తుంది అని అరవసాగారు. యాత్రికులు కొందరు తెలుగుదేశం విమానం ఎక్కబోగా, ముందు మా విమానం నిండిన తర్వాతే ఆ విమానం ఎక్కాలంటూ హనుమంతురావు, బలరాంనాయక్‌లు అభ్యంతరం పెట్టారు. దీంతో నెల్లూరులో ప్యాసింజర్లను ఎక్కించుకునేప్పుడు సిటీబస్సుల సిబ్బంది గొడవపడ్డట్లుగా... తెలుగుదేశం, కాంగ్రెస్ నాయకులు గొడవ పడసాగారు. ఒకర్నొకరు అమ్మలక్కలు తిట్టుకున్నారు. వీరి రోత పంచాయితీ చూసి... తెలుగు యాత్రికులు... మా తండ్రుల్లారా, మీరెళ్లిపోండి... మాకు మీ విమానాలూ వద్దు, మీరూ వద్దు... ఈ వరదల్లోనే హాయిగా వుంది... మేం ఇంకొంతకాలం ఇక్కడే వుంటాం... ఈ బురదకంటే వరదలే మేలు అని అనసాగారు. ఇక్కడితో స్క్రీన్ మీద స్టోరీ ఆగిపోయింది.

అప్పుడు మళ్లీ సోనియానే అందుకుని... మీరైనా, సైన్యమైనా వారికి ఆహారపొట్లాలు అందించగలిగారు, తాళ్లతో నిచ్చెనలేసి ఒడ్డుకు చేర్చారు. కాని ఈ వరదల్లో మేం ఉండగలమన్న మనోస్థైర్యాన్ని ఇవ్వలేకపోయారు కదా! యాత్రికులకు ఆ గుండె నిబ్బరాన్ని, మనోస్థైర్యాన్ని అందించింది వీళ్లే అందుకే వీరికి ఈ సన్మానం... ఇది తప్పా? తప్పా? తప్పా? అని సినిమాలో మాదిరిగా ప్రశ్నించింది. దానికి మోడీతో సహా సభలోవున్న వారంతా కాదు... కాదు... కాదు అని మూడుసార్లు చెప్పారు.

★★★★★

# భరతనాట్యం, జానపద నృత్యంలో దిట్ట "శ్రీజ"




భరతనాట్యం, జానపద నృత్యంతో అందరిని మైమరపిస్తున్న శ్రీజ(10) నెల్లూరు నగరం దాడివారివీధికి చెందిన జాలముడి మీరాబాబు, అనూరాధల పుత్రిక. రత్నం హైస్కూల్లో 6వ తరగతి చదువుతుంది. చిన్నప్పటి నుండి డాన్స్ మీద మక్కువతో సంగీతానికి తగ్గట్టు స్టెప్పులేస్తున్న శ్రీజను తల్లిదండ్రులు నెల్లూరు ఆర్ఆర్ వీధిలోని శ్రీగురుకృప కళాక్షేత్రంలో చేర్పించారు. నృత్య గురువు సురభిగాయత్రి పర్యవేక్షణలో శ్రీజ భరతనాట్యం, జానపద నృత్యంలో శిక్షణపొంది ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి సంగీతనృత్యాభిమానుల ప్రశంసలు అందుకుంది. ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్రస్థాయిలో దాదాపు 150 ప్రదర్శనలు ఇచ్చి ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకొంది. బీజేపీ జాతీయనేత యం.వెంకయ్యనాయుడు, రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, అప్పటి కలెక్టర్ బి.శ్రీధర్, నెల్లూరురూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకుంది. 2011లో కళాదీప్తి డాన్స్‌పోటీల్లో పాల్గొని తృతీయ బహుమతి, డాన్స్ డాన్స్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన డాన్స్ పోటీల్లో బహుమతిని అందుకుంది. 2013లో సృజనా మహిళాశక్తి వారు నిర్వహించిన పోటీల్లో ప్రథమబహుమతి, పెళ్ళూరు పట్టాభిరామిరెడ్డి వారు నిర్వహించిన పోటీల్లో ప్రథమ బహుమతి అందుకొంది. శ్రీగురుకృపా కళాక్షేత్రం వార్షికోత్సవంలో 108నృత్యకారిణులతో ప్రదర్శనఇచ్చి అందరి కరతాళధ్వనులు అందుకొంది. ప్రపంచ తెలుగు మహాసభలు-2013, స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వేడుకల్లో నృత్యప్రదర్శనలిచ్చి అధికారుల మన్ననలు అందుకుంది.

# విద్యాపక్షోత్సవాల్లో "అక్షద" ఫౌండేషన్



విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేస్తున్న అక్షద ఫౌండేషన్ సభ్యులు

నెల్లూరు గాంధీనగర్‌లోని మహాత్మాగాంధీ నగరపాలక ప్రాథమిక పాఠశాలలో ఈనెల 3న అక్షద ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాపక్షోత్సవాలను పురస్కరించుకొని జిల్లా సామాజిక అటవీశాఖ సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అక్షద ఫౌండేషన్ ఛైర్మన్ బి.మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా గత మూడు సంవత్సరాలుగా పాఠశాలల ఆవరణలోనూ, విద్యార్థుల ఇళ్ళల్లో మొక్కలు నాటేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాల అవసరాలను తీర్చే చర్యలు తమ ఫౌండేషన్ తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు మండల విద్యాశాఖాధికారి రమేష్‌బాబు రాజీవ్ విద్యామిషన్ ఏఎంఓ బాలాజీరావు, సియంసి సభ్యులు జయరామనాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజారంతుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు యూనిఫాం, మొక్కలను పంపిణీచేసారు.

## మేషం

అశ్వని, భరణి, కృత్తిక 1 పాదము

కోర్టు కేసులందు అనుకూలత ఉంటుంది. పనులు టెన్షన్‌పెడుతూ నిదానంగా జరుగుతాయి. తొందరపాటు, మాటదురుసుతనం తగ్గించుకొనండి. కొత్తపెట్టుబడులు, ఆర్థికాభివృద్ధి పరంగా ఆలోచనలుంటాయి. వృత్తి వ్యాపారాలలో పెరుగుదల ఆదాయం బాగుంటుంది. కుటుంబ వ్యవహారాలలో కుటుంబసభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు ఏర్పడవచ్చును. వస్త్ర బంగారం, వ్యాపారాలు లాభిస్తాయి.

## వృషభం

కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

ప్రముఖులను, మిత్రులను కలుసుకొనడం సంప్రదింపులు జరపడముంటుంది. రాజకీయ వ్యవహారాలలోగానీ, ఆర్థిక వ్యవహారాలలోగాని తొందర చూపకండి. ఆర్థికస్థితి బాగుంటుంది. వృత్తిపరంగా మంచి అభివృద్ధి ఆదాయముంటుంది. వ్యాపారులకు మంచి ఆర్థికావకాశాలు దొరుకుతాయి. ఆదాయవృద్ధి కలదు. శుభకార్యాలలో పాల్గొంటారు.

## మిథునం


మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

అధికారులతో పబ్లిక్‌తో జాగ్రత్తగా మెలగండి. తండ్రి వర్గ బంధువుల అనారోగ్య బాధలుంటాయి. ఉద్యోగులకు అదనపు బాధ్యతలుంటాయి. నిరుద్యోగులకు ఇంటర్వ్యూ అవకాశాలు లభిస్తాయి. పెట్టుబడి అవకాశాలు, వ్యాపార భాగస్వామ్యమునకు పిలుపు లభించవచ్చును. వృత్తులు బ్రోకర్లు ఏజెంట్లకు ఆదాయం పెరుగుతుంది. ఆస్థిపంపకాలు ప్రస్తుతం వాయిదాపడడం మంచిది.


## కర్కాటకం

పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష


అగ్రిమెంట్లు, హామీలకు దూరంగా ఉండండి. ఉద్యోగులు అధికారులతో అనుకూలంగా మెలుగుతారు. ప్రభుత్వపరంగా అనుమతులు, ఋణాలు మంజూరుకాగలవు. ఆర్థికపరమగు లావాదేవీలు సమస్యలుగా మారుతాయి. రావలసిన బాకీలు నిలబడటం, చెల్లింపులపై వత్తిడి పెరుగుతుంది. బంధుముఖ్యుల యొక్క అనారోగ్య వార్తలు వింటారు.

## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

వృత్తి వ్యాపారాలలో క్రొత్త అవకాశాలు రావడం ఆదాయం పెరగడం జరుగుతుంది. విలువైన వస్తువులు నగదు జాగ్రత్త పరచుకొనండి. ఉద్యోగప్రయత్నాలు ఫలించే స్థితి ఉన్నది. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడపడం, క్రొత్త పరిచయాలుంటాయి. శుభకార్యాలలో పాల్గొనడం, శుభకార్యాలు నిర్వహించడం జరుగుతుంది. కోర్టుకేసులలో అనుకూలత ఉంటుంది.

## కన్య

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

శుభకార్య ప్రయత్నాలు ఫలించగలవు. వృత్తి వ్యాపారాలలో నిలద్రొక్కుకొనడం, రాబడి పెరగడం జరుగుతుంది. కుటుంబం మీద నీ నిర్ణయాలు రుద్దకండి. కుటుంబసభ్యులకు స్వేచ్ఛ ఇవ్వండి. ఆరోగ్యము సరిగా ...డక బాధపెట్టినా, అనుకున్న పనులు సవ్యంగా జరుగు...యి. దూరప్రాంతం నుండి ఆహ్వానాలు అందుకొనడం, అందుకొరకై ప్రయాణాలుంటాయి.



# రాశి - మీ వాసి

బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

తేది. 05.07.2013 నుండి
తేది. 11.07.2013 వరకు

ఈవారం మేషంలో కేతువు, వృషభ మిథున కర్కాటకములందు చంద్రుడు, మిథునంలో రవికుజబుధగురువులు. కర్కాటకంలో శుక్రుడు, తులలో శనిరాహువులు సంచరిస్తారు.

### జ్యేష్ఠమాస కృష్ణపక్షతిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 05 | శుక్ర | త్రయోదశి | పూర్తిగా |
| తేది. 06 | శని | త్రయోదశి | ఉ॥గం.7.20వ॥ |
| తేది. 07 | ఆది | చతుర్దశి | ఉ॥ గం.9.15వ॥ |
| తేది. 08 | సోమ | అమావాస్య | ప॥ గం.11.16వ॥ |


### ఆషాడమాస శుక్ల పక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 09 | మంగళ | పాడ్యమి | ప॥ గం. 1.11వ॥ |
| తేది. 10 | బుధ | విదియ | ప॥గం.2.53వ॥ |
| తేది. 11 | గురు | తదియ | సా॥గం. 4.12వ॥ |

## తుల

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

వ్యాపారవర్గాలకు ఆర్థికస్థితి బాగుండి ఆదాయము తృప్తికరంగా ఉంటుంది. ప్రభుత్వ అనుమతులందు ఆలస్యంకాగలదు. శుభకార్యాలలో పాల్గొనడం, ప్రయాణ శ్రమ ఎక్కువగా ఉంటుంది. ఆర్థిక విషయాలలోగాని, కుటుంబ విషయాలలోగాని అతిగా ఆశలు, ఆలోచనలు పెట్టుకొనవద్దు. వృత్తిపరంగా పలుకుబడి పెరుగుతుంది. కుటుంబసభ్యులకు అనారోగ్యబాధలుంటాయి.

## వృశ్చికం

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

బంధుముఖ్యుల అనారోగ్యవార్తలు తెలుస్తాయి. పెట్టుబడులు జాయింట్ వెంచర్ల విషయంలో ఆలోచన అవసరం. బంధువులు, కుటుంబసభ్యులతో బేధాభిప్రాయాలు కలుగవచ్చును. పనులు అనుకున్న విధంగా జరుగుతున్నా ఆటంకాలు ఎదురుకాగలవు. వ్యాపారవర్గాలకు అవకాశాలు తప్పిపోవడం, ఆదాయం తగ్గిపోవడం, అధికముగా ఖర్చులు పైనబడటం జరుగుతుంది.

## ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

అనుకున్న పనులు, కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. స్థిరాస్తుల క్రయవిక్రయాలలో తొందరపడ్డు. సోదరవర్గంతో చిన్న విభేదాలు రావచ్చును. ఈ రాశి వారికి ఆదాయానికి తగ్గ ఖర్చులు పెరుగుతాయి. చదువులు, శుభకార్యాలు ప్రయాణఖర్చులు అధికము కాగలవు. వృత్తివ్యాపారాలలో తీరిక దొరకదు. మంచి వ్యాపార అవకాశాలు, పెట్టుబడి అవకాశాలు లభించగలవు.

## మకరం


ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

వృత్తి వ్యాపారాలలో అవకాశాలు చేజారిపోవచ్చును. కోర్టు వ్యవహారాలు ఆందోళన కలిగించవచ్చును. బంధువర్గంతో విభేదాలు చోటుచేసుకొంటాయి. పలుకుబడి, మాట చలామణీ బాగున్నా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకతప్పదు. వేడుకలు, శుభకార్యాలలో పాల్గొనడం, తద్వారా ఖర్చులు ఉండగలవు. నూతన పెట్టుబడులు, భాగస్వామ్య విషయంలో తొందరపడవద్దు.

## కుంభం

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

స్వల్పంగా మొదటి మూడురోజులు ఆరోగ్యం దెబ్బతినవచ్చును. స్థిరాస్తులు, ఇండ్లుకొనే ప్రయత్నం జరుగవచ్చును. శుభకార్య ప్రయత్నాలు పెరుగుతాయి. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. వ్యాపారంలో అదనపు పెట్టుబడులు, అభివృద్ధికి కృషిచేస్తారు. ఆదాయం పెరుగుతుంది. స్థిరాస్తులపై రాబడి, రావలసిన బాకీలు కొంత లభించడం, దూరప్రయాణాలు నిర్ణయంకావడం జరుగుతుంది.

## మీనం

పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

శుభకార్యాలలో పాల్గొనడం, దైవదర్శనం, ప్రయాణాలుంటాయి. అనవసర విషయాలకు దూరంగా ఉండటం మంచిది. ఉద్యోగులకు అధికారులకు అదనపు బాధ్యతలు, స్థానమార్పులుంటాయి. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వ్యాపార విస్తరణ, పెట్టుబడులు, పొదుపు పథకాలపై దృష్టిపెడతారు. ఆదాయం పెరుగుతుంది. ఆదాయానికి తగ్గట్లు ఖర్చులు రూపొందించుకొంటారు.

# మండుతున్న పెట్రోలు ధరలు

- లీటరుపై 2.38పెరుగుదల
- జిల్లాపై నెలకు 97.58 లక్షల భారం

పెరుగుతున్న పెట్రోలు ధరలు వాహనదారులను బెంబేలెత్తిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం గతనెల 28న మరలా లీటరు పెట్రోలుపై 1.82పెంచింది. రవాణా ఇతర పన్నులు 31 శాతం కలిపి నెల్లూరు జిల్లాలో లీటరుపై మొత్తంగా 2.38రూ॥లు పెరిగింది. నెల్లూరులో ప్రస్తుతం 72.05 ఉన్న ధర 74.43కు చేరింది. పెరిగిన ఈ ధరలు గత నెల 28న అర్ధరాత్రి నుండి అమలులోకి వచ్చాయి. నెల్లూరుజిల్లాలో పెట్రోలు వాడకం నెలకు 41లక్షల లీటర్లు కాగా పెట్రోలు లీటరుపై 2.38పెరగడంతో జిల్లాలో వాహనదారులపై నెలకు 97.58 లక్షల భారంపడుతోంది. దీంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు ద్విచక్రవాహనాల దరిదాపులకు పోలేని పరిస్థితి ఏర్పడింది.

# ఎన్నికల్లో తడాఖా చూపిస్తాం


సమావేశంలో ప్రసంగిస్తున్న యం.వెంకయ్యనాయుడు, పక్కన కిషన్‌రెడ్డి

రాబోయే ఎన్నికల్లో తడాఖా చూపిస్తాం...నెల్లూరు పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటాం. భారతీయ జనతాపార్టీవైపు అన్ని పార్టీలు చూస్తున్నాయి. మనకు మంచి రోజులు రానున్నాయి ఉందిలే మంచికాలం... ముందుముందునా..స్థానిక ఎన్నికల్లోను సత్తా చాటుదాం...కలసికట్టుగా గట్టిగా కృషిచేయుండంటూ భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు యం.వెంకయ్యనాయుడు, బిజెపిపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బి.కిషన్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నెల్లూరులోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో గతనెల 28న జిల్లా పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు స్థానాన్ని ఈ దఫా బిజెపి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ నాయకత్వాన్ని దేశప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. పట్టు వున్న స్థానిక సంస్థల స్థానాలను గుర్తించి, ఎక్కడా పట్టువదల కుండా ముందుకు సాగాలన్నారు. రైతులు, మహిళలు, కార్మికులు, చేతివృత్తుల వారు, విద్యార్థులు, అన్నివర్గాల వారిని కలుపుకొని పోయేలా కృషిచేయాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. 1998లో జిల్లాలో ఎలాంటి మద్దతు లేకుండానే బిజెపి పార్టీకి 1.95లక్షలఓట్లు వచ్చాయన్నారు.

**జూలై 14న బిజెపి ప్రజాచైతన్య సదస్సు:**


జూలై నెల 14వతేదీన నెల్లూరు నగరంలో జరిగే భారతీయ జనతాపార్టీ ప్రజాచైతన్య సదస్సు ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సురేష్‌రెడ్డి కాకు విజయలక్ష్మి, కె.ఆంజనేయరెడ్డి, ఎం.రమేష్, భాస్కర్‌గౌడ్, రాగినేని కృష్ణయ్య, వరదయ్య, శ్రీనివాసులు, మారుతీరెడ్డి, సురేంద్రరెడ్డి, ఎ.కె.జయరాజ్, ఎం.సురేష్, సి. హెచ్.శ్రీనివాసులు పాల్గొన్నారు.


# పెళ్లి సంబంధాలు



## వధువు కావలెను

1. 1980 మే 5 జననం. ఎత్తు 6'3". చదువు యం.బి.బి.యస్(విశాఖపట్నం), యం.పి.హెచ్(యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్, ప్రస్తుతం రీసెర్చి అసిస్టెంట్(న్యూరాలజి/స్ట్రోక్) యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్. పారితోషికం 50వేల డాలర్లు సం॥నకు. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
2. 1979 అక్టోబరు 10 జననం. ఎత్తు 5'7". చదువు బి.కాం, యం.బి.ఏ. ఉద్యోగం అకౌంటెంట్, ప్రైవేట్ కంపెనీ. జీతం నెలకు 15,000/-. ఆస్థి విలువ 50లక్షలు ఉన్నతమైనరెడ్డి వ్యవసాయ కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
3. 1981 డిసెంబరు 20 జననం. ఎత్తు 5'81/2". చదువు బి.ఇ(సిబిఐటి), యం.యస్(శాన్‌జోన్‌స్టేట్ యూనివర్శిటీ(యు.యస్.ఎ). ప్రస్తుతం రియల్‌ఎస్టేట్ & బిల్డర్స్) ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్థివాటా 20కోట్లు. స్వస్థలం కర్నూలుజిల్లా. ప్రస్తుతనివాసం హైదరాబాద్.
4. 1983 జూలై 22 జననం. ఎత్తు 5'71/2". చదువు బి.యస్.సి, యం.యస్.సి, పి.హెచ్.డి(మ్యాథ్స్). ఉద్యోగం అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేథమేటిక్స్, ఆచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బెంగుళూరు. జీతం నెలకు 1లక్ష.
5. 1979 ఫిబ్రవరి 1 జననం. ఎత్తు 6'1". చదువు బి.ఇ(ఆర్క్). స్వంత బిజినెస్ ఆస్థివాటా 40కోట్లు. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం బెంగుళూరు.



## వరుడు కావలెను

6. 1986 నవంబరు 13 జననం. ఎత్తు 5'61/2". చదువు బి.ఇ(కంప్యూటర్స్). ఉద్యోగం టి.సి.యస్(చెన్నై). జీతం నెలకు 50,000/-. ఆస్థివాటా 1కోటి. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం ప్రకాశంజిల్లా. ప్రస్తుతనివాసం మద్రాసు.
7. 1988 అక్టోబరు 2 జననం. ఎత్తు 5'6". చదువు బి.ఇ(బయోటెక్) ఉద్యోగం స్కియోఇన్నైర్, మద్రాసు, జీతం నెలకు 25,000/-. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగ కుటుంబం. ఆస్థివిలువ 2కోట్లు. ప్రస్తుతనివాసం మద్రాసు.
8. 1988 జూన్ 28 జననం. ఎత్తు 5'7". చదువు బి.టెక్(ఐటి) జె.యన్.టి.యు(హైదరాబాద్). పిజిడి యమ్, ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్థివాటా 50లక్షలు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
9. 1987 నవంబరు 18 జననం. ఎత్తు 5'5". చదువు యం.బి.బి.యస్(పిజి). ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్థివాటా 10కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా, ప్రస్తుతనివాసం హైదరాబాద్.
10. 1987 మే 17 జననం. ఎత్తు 5'6". చదువు బి.ఏ. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్థివిలువ 25కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413, పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4.
9848034522
9440639460.
పోస్ట్‌బాక్స్ నెం.4, C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ప్లాట్ నెం. 1 & 2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

PDF Compressor Free Version



# నింగినంటిన గెలుపు

(మొదటిపేజీ తరువాయి)

అర్ధరాత్రి సమయాన ఆకాశంలో అద్భుతం... కాదు కాదు అత్యద్భుత విజయం... భారత కీర్తిపతాకను వినువీధిలో ఎగురవేస్తూ, భారత అంతరిక్ష ప్రగతిని ప్రపంచానికి చాటుతూ ఈ నెల 1వ తేదీ రాత్రి 11.41 గంటలకు నెల్లూరుజిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం(షార్) నుండి ప్రయోగించిన పీఎస్ఎల్‌వి-సి22 సూపర్ సక్సెస్ అయ్యింది. అర్ధరాత్రి ప్రయోగం ఆకాశంలో అందమైన అద్భుతాన్ని ఆవిష్కరించింది. ఈ ప్రయోగాన్ని శాస్త్రవేత్తలతో పాటు ప్రజలు కూడా ఎంతో ఆసక్తిగా తిలకించారు. అర్ధరాత్రయినా కూడా షార్ పరిసరాల ప్రాంతాలతో పాటు సూళ్లూరుపేట, డి.వి.సత్రం, తడ మండలాల ప్రజలు నిద్రపోకుండా మిద్దెలెక్కి తూర్పుదిక్కు వైపు చూడసాగారు. దేశవ్యాప్తంగా కూడా ప్రజలు టీవీలలో ఈ రాకెట్ విజయం వార్త కోసం ఎదురుచూసారు. కౌంట్‌డౌన్ '0'కి చేరగానే మొదటి ల్యాంచ్‌ప్యాడ్ నుండి నారింజనిప్పులు విరజిమ్ముతూ నింగికేసి దూసుకుపోయింది పీఎస్ఎల్‌వి-సి22. మొత్తం ప్రయోగం నాలుగు దశల్లో పూర్తికాగా 20, 25నిముషాల వ్యవధిలో 1425కిలోల బరువుగల ఇండియన్ రీజనల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టం(ఐఆర్ఎన్ ఎస్ఎస్-1ఎ) ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టారు. ప్రయోగం విజయవంతం కాగానే శాస్త్రవేత్తల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకర్నొకరు ఆలింగనం చేసుకుని అభినందనలు తెలుపుకున్నారు. అంతరిక్ష ప్రయోగాలలో 'ఇస్రో'కి ఇది 104వ ప్రయోగం. పీఎస్ఎల్‌వి సిరీస్‌లో ఇది 23వ విజయం. దీంతో పీఎస్ఎల్‌విపై భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ పెట్టుకున్న నమ్మకానికి తిరుగులేకుండా పోయింది.

పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన ఈ ఉపగ్రహాన్ని మన దేశ అవసరాల కోసమే ప్రయోగించారు. నావిగేషన్ వ్యవస్థ కోసం ఇప్పటి వరకు మనం అమెరికా ఉపగ్రహవ్యవస్థను వాడుకుంటున్నాం. ఐఆర్ఎన్ఎస్ఎస్ ఉపగ్రహ వ్యవస్థలో 7ఉపగ్రహాలను ప్రయోగించేందుకు ఇస్రో సన్నద్ధమవుతుంది. నావిగేషన్ వ్యవస్థ పూర్తిగా అందుబాటులోకి రావాలంటే 11ఉపగ్రహాలను ప్రయోగించాల్సి వుంటుంది. అయితే ప్రస్తుతానికి ఏడు ఉపగ్రహాలను పంపించి కొంతమేరకైనా నావిగేషన్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు ఇస్రో కృషి చేస్తుంది. 2015 నాటికి పూర్తిస్థాయిలో నావిగేషన్ వ్యవస్థను అందుబాటులోకి తేవడమే ఇస్రో లక్ష్యం. ఈ ఉపగ్రహ వ్యవస్థ పూర్తిగా అందుబాటులోకి వస్తే భూ, జల, వాయు మార్గాల స్థితిగతులు తెలుసుకోవడానికి వాహనచోదకులకు దిశానిర్దేశం చేయడానికి, సెల్‌ఫోన్‌తో రవాణామార్గాలను అనుసంధానం చేయడానికి వీలవుతుంది.

అంతరిక్ష ప్రయోగాలలో అంతర్జాతీయంగా భారత ప్రతిష్టను ఇనుమడింపజేస్తూ పీఎస్ఎల్‌వి-సి22ను విజయవంతం చేసిన 'ఇస్రో' టీమ్‌కు భారతజాతి యావత్తు అభినందనలు తెలుపుతోంది.

# తెలంగాణ చీడ

(మొదటిపేజీ తరువాయి)

అధిష్టానం ఏం చేస్తుంది, ఏం చేయబోతుందనేది టీఆర్ఎస్ నేతలకు అర్థం కాకుండా పోయింది. తమ ప్రమేయం లేకుండా, తమను సంప్రదించకుండా కేంద్రం తెలంగాణను ప్రకటిస్తుందేమోనని వారి ఆందోళన.

విభజించు... పాలించు అనే సిద్ధాంతాన్ని కాంగ్రెసోళ్లు తెల్లదొరల నుండీ వారసత్వంగా తెచ్చుకున్నారు. దేశాన్ని విభజించిన ఘనత ఆ పార్టీదే! కులాలు, మతాల వారీగా ప్రజలను విభజించి, వారిని ఓట్ల బ్యాంకులుగా చేసుకుని పరిపాలిస్తున్న ఖ్యాతి వారిదే! తెలంగాణ విషయంలోనూ వారు అదే నీతిని అనుసరించబోతున్నారా? జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తుంటే అది నిజమేననిపిస్తుంది. కాంగ్రెస్‌కు ప్రజల అవసరాలు, సమస్యలతో పనిలేదు. తమ సమస్యలు, ప్రయోజనాలే ముఖ్యం. తెలంగాణ అంశాన్ని ఏ రాజకీయ కోణంలో పరిష్కరిస్తే తమకు ప్రయోజనమనే దానిపై కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించింది. ఈ కోణంలోనే రాయలతెలంగాణ అంశాన్ని తెరమీదకు తెస్తుంది. తెలంగాణలోని పది జిల్లాలలో పాటు రాయలసీమలోని కర్నూలు, అనంతపురం జిల్లాలను కలిపి రాయలతెలంగాణ ఏర్పాటు చేయాలనేది ఒక ప్రతిపాదన. దీంతో ఆంధ్రాప్రాంతంలోని 9జిల్లాలతో పాటూ రాయలసీమలో మిగిలిన చిత్తూరు, కడపజిల్లాలతో సీమాంధ్ర ఏర్పాటవుతుంది. తెలంగాణలో టీఆర్ఎస్, సీమాంధ్రలో వైయస్సార్ కాంగ్రెస్ బలంగా వున్నాయి. రాష్ట్ర రాజకీయాలలో ఈ రెండు పార్టీలను దెబ్బతీయడం కాంగ్రెస్ ప్రధానలక్ష్యం. ప్రత్యేకంగా తెలంగాణ ఇస్తే అక్కడ టీఆర్ఎస్ బలపడుతుంది. సీమాంధ్రలో వైకాపాకు పూర్తి పట్టు దొరుకుతుంది. ఈ విధంగా రాష్ట్రాన్ని విభజిస్తే కాంగ్రెస్ నామరూపాలు లేకుండా పోతుంది.

రాయలసీమలోని నాలుగుజిల్లాలలో వైకాపాకు పూర్తి బలం వుంది. ఆ నాలుగుజిల్లాలను రెండు ప్రాంతాలకు పంచడం ద్వారా వైకాపాను బలహీన పరచవచ్చు. కర్నూలు, అనంతపురం జిల్లాలను తెలంగాణలో కలిపితే టీఆర్ఎస్ ప్రభావాన్ని కూడా బాగా తగ్గించవచ్చు. అలాగే సీమాంధ్రలో చూస్తే ఉత్తరకోస్తా జిల్లాల్లో వైకాపా హవాకు బ్రేకులు వేయొచ్చనేది కాంగ్రెస్ అధిష్టానం పన్నాగం.

అయితే ఈ ప్రతిపాదన రాష్ట్రానికి ఎంతమాత్రం మేలు చేయదు. రాష్ట్రాన్ని ఇప్పుడున్నట్లే యధాతథంగా వుంచడం ఒక మార్గం. లేదంటే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించి సీమాంధ్ర, తెలంగాణలకు రెండు కొత్త రాజధానులను ఏర్పాటు చేయడం అత్యుత్తమ మార్గం. హైదరాబాద్‌ను తెలంగాణకు ఇచ్చి ఆంధ్రావాళ్లను వట్టి చేతులతో పొమ్మంటే వూరుకోరు కదా!

తెలంగాణ పే[illegible] ‌రుగుతున్న రాజకీయక్రీడకు ప్రజలు బలిపశువులవుతున్నారు. తొందరగా ఈ ఆటకు ఋ[illegible] ‌ పలకాలి. తెలంగాణ ఉందా? లేదా? అనే విషయానికి అధిష్టానం తెరదించాలి.

## భారీగా ఎస్సైల బదిలీలు

ఎన్నికల సీజన్ మొదలు కావడంతో అధికారుల బదిలీలు కూడా ప్రభుత్వం పూర్తి చేసింది. జిల్లాలో ఒకేసారి 49 మంది ఎస్సైలను వివిధ స్టేషన్లకు బదిలీ చేసారు. ఎస్సైల బదిలీలలో గత ఎస్పీ బి.వి.రమణకుమార్ ముద్ర స్పష్టంగా కనిపించింది. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఆయన పోస్టింగ్‌లు వేసి వెళ్ళారు. అయితే కొందరు ఎస్సైలు మాత్రం కోరుకున్న చోటుకు పోగలిగారు. కోవూరు నియోజకవర్గంలో మాత్రం ఓ యువనాయకుడు సిఫార్సులకు పెద్దపీట వేసినట్లు తెలుస్తుంది. మొత్తానికి జిల్లాలో ఎక్కువ స్టేషన్లలో మార్పులు జరిగాయి.



ఈ నెల 3వ తేదీన బోగోలు మండలం, ఏబి కండ్రిగలో కావలి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరిన 100మంది కాంగ్రెస్‌కు చెందిన కార్యకర్తలు

# అధికార బదిలీలు

(మొదటిపేజీ తరువాయి)

ఇక కొత్త కలెక్టర్‌గా నాగులపల్లి శ్రీకాంత్ 2వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన శ్రీకాంత్ 1998లో సివిల్స్‌కు ఎంపిక య్యారు. 2000 నుండి 2002వరకు కరీంనగర్, చిత్తూరుజిల్లాల్లో అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేసారు. 2002 నుండి 2005 మధ్య పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేశారు. 2003లో రాజమండ్రిలో గోదావరి పుష్కరాల ప్రత్యేకాధికారిగా సమర్ధవంతంగా సేవలందించారు. 2005 నుండి 2007 వరకు విశాఖ నగరపాలక సంస్థ కమీషనర్‌గా పనిచేసి తన పనితీరుతో విశాఖవాసుల మన్ననలందుకున్నారు. ఆ తర్వాత టీటీడీ జెఇఓగా బాధ్యతలు నిర్వహించారు. 2008 నుండి 2011వరకు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా పనిచేసారు. 2011 నుండి రాజీవ్ ఆరోగ్యశ్రీ సిఇఓగా సేవలందించారు. కొంతకాలం నుండి వెయిటింగ్‌లో వున్న ఆయన్ను ప్రభుత్వం నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా నియమించింది.

ఎలాంటి ఉన్నతాధికారైనా ఒక ఏడాదైనా పనిచేయాలని కోరుకునేది నెల్లూరు జిల్లాలోనే! రాజకీయంగా కొంచెం ఒత్తిడి వుంటుంది తప్పితే ఎలాంటి తలనొప్పులు వుండవు. మంచిగా, సమర్ధవంతంగా పనిచేస్తే ఈ జిల్లా ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుంటారు. చెత్తగా పనిచేస్తే చెత్తతో సమానంగా చూస్తారు. ఒక మంచి జిల్లాకు కలెక్టర్‌గా వచ్చిన శ్రీకాంత్ ఇక్కడి ప్రజల సమస్యలను తెలుసుకుని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని ఆశిస్తూ, అభినందిద్దాం.

### సంతృప్తితో రంగారెడ్డికి...

కడపజిల్లా రాజుపాలెం మండలం కులూరు గ్రామానికి చెందిన బి.శ్రీధర్ 2011 ఏప్రిల్ 22వ తేదీన నెల్లూరుజిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ముందు కలెక్టర్లుగా పనిచేసిన ఎం.రవిచంద్ర, కె.రాంగోపాల్‌లు జిల్లాను గబ్బుపట్టించారు. పరిపాలనా వ్యవస్థను అవినీతితో అస్తవ్యస్తం చేసారు. ఒక కలెక్టర్ అయితే క్యాంపు కార్యాలయాన్నే కంపు కార్యాలయంగా మార్చారు. శ్రీధర్ అలాంటి సంస్కృతికి దూరంగా పని సంస్కృతికి దగ్గరగా వుండినారు. వచ్చినప్పటి నుండి గ్రామాల్లో ఎక్కువగా తిరిగారు. రైతులు, గిరిజనుల సమస్యలపై ప్రధానంగా దృష్టిపెట్టారు. ఈ జిల్లాలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయించి రైతులు పండించిన ధాన్యానికి మద్దతుధర కల్పించడంలో కలెక్టర్‌గా శ్రీధర్ చేసిన కృషిని ఈ జిల్లా రైతులు ఎప్పటికీ గుర్తుపెట్టుకునే వుంటారు. ప్రభుత్వ వసతిగృహాలలో మార్పులు తెచ్చారు. 'సరస్వతినిధి'ని ఏర్పాటు చేసి ప్రతిభావంతులైన పేదవిద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేసారు. పందులదొడ్డి వంటి పెద్దాసుపత్రిలో తన కొడుక్కి టాన్సిల్ ఆపరేషన్ చేయించి ప్రభుత్వ వైద్యంపై ప్రజలలో నమ్మకం పెంపొందించారు. ఇలా రెండేళ్ల మూడు నెలల కాలంలో కలెక్టర్‌గా శ్రీధర్ ఎన్నో మంచి పనులు, ప్రజలకు ఉపయోగపడే పనులు చేసారు. ప్రజలకు సేవ చేయగలిగాననే సంతృప్తిని మూటగట్టుకుని ఈ జిల్లా నుండి వెళ్లిపోయారు. హేట్సాఫ్ టూ శ్రీధర్!

### రమణకుమార్ గుంటూరుకు.. రామకృష్ణ నెల్లూరుకు...

జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్ బదిలీ ఎట్టకేలకు జరిగిపోయింది. గుంటూరు అర్బన్ ఎస్పీగా ఆయనను బదిలీ చేయడం, అక్కడ బాధ్యతలు తీసుకోవడం కూడా జరిగాయి. దీంతో ఆనం సోదరులు గత కొంతకాలంగా చేస్తున్న ఎస్పీ బదిలీ ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించినట్లయ్యింది.

ఇక జిల్లా కొత్త ఎస్పీగా పివిఎస్ రామకృష్ణ 3వ తేదీ సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్-2 డిసిపిగా పనిచేస్తున్న ఆయనను నెల్లూరు ఎస్పీగా బదిలీ చేయడం జరిగింది. విజయవాడకు చెందిన రామకృష్ణ 1987లో గ్రూప్-1 అధికారిగా పోలీసుశాఖలో ప్రవేశించారు. వరంగల్, కరీంనగర్, చీరాల, గూడూరులలో డీఎస్పీగా పనిచేసారు. కొత్తగూడెం ఓఎస్‌డిగా కొంతకాలం పనిచేసారు. హైదరాబాద్ రీజియన్ ఇంటలిజెన్స్, విజిలెన్స్ సెల్, నిజామాబాద్ జిల్లాలలో అదనపు ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తించారు. 2000 ప్రాంతంలో టీటీడి విజిలెన్స్ సెక్యూరిటీ అధికారిగా పనిచేస్తూ ఐపిఎస్ హోదా పొందారు. ఎస్పీగా తొలిసారి రంగారెడ్డి జిల్లాలో పనిచేసారు. ఆ తర్వాత కృష్ణా, చిత్తూరుజిల్లాలలో పనిచేసారు. గత ఎస్పీ రమణకుమార్‌లాగే రామకృష్ణ కూడా సున్నిత మనస్కుడనే పేరుంది. కాకపోతే తప్పుచేస్తే మాత్రం చూసీచూడనట్లు వదిలేసే రకం కాదని, ఖచ్చితంగా శిక్షించి తీరుతాడనే ప్రచారం వుంది. తినబోతూ రుచి అడగడమెందుకు...? చూద్దాం! ఆయన పనితీరు ఏ విధంగా వుండబోతుందో...!

### రమణకుమార్ డిఐజి...

జిల్లా ఎస్పీగా బి.వి.రమణకుమార్ కొద్దిరోజుల క్రితమే రెండేళ్లు పూర్తి చేసుకున్నారు. నెల్లూరుజిల్లా ఎస్పీగా వుండగానే ఆయనకు డిఐజిగా పదోన్నతి లభించింది. పదోన్నతి వచ్చినవెంటనే బదిలీ కూడా జరిగిపోయింది.

రెండేళ్లక్రితం ఈ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రమణకుమార్ పోలీసుశాఖ పరంగాకంటే మానవత్వం పరంగా తన ముద్రను వేసుకున్నాడు. 'క్యాప్'(చైల్డ్ అండ్ పోలీస్) ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసి, దానిని డిజిపి దినేష్‌రెడ్డి చేతనే ప్రారంభింపజేసాడు. బోడిగాడితోటలో చదువు సంధ్య లేక సమాధుల్లో ఆడుకుంటున్న పిల్లలను ఈ ప్రాజెక్ట్‌లో చేర్చి, కొండాయపాళెం గేటు వద్ద వారికి ప్రత్యేక హాస్టల్ వసతి కల్పించి చదివిస్తున్నారు. జిల్లాకు ఏ ఉన్నతాధికారి వచ్చినా ఎస్పీ వారిని క్యాప్ ప్రాజెక్ట్‌కు తీసుకెళ్లేవాడు. జాతీయస్థాయిలో ఈ 'క్యాప్' ప్రాజెక్ట్‌కు మంచి ప్రచారాన్ని కల్పించడంలో ఎస్పీ కృషి ఫలించింది. ఆయన దినచర్యలో 'క్యాప్' సందర్శన ఒక భాగంగా వుండేది. నెల్లూరులో లేకుంటే తప్పితే అక్కడికి పోని రోజంటూ వుండేది కాదు.

'క్యాప్'పై వున్న శ్రద్ధ పోలీసు క్యాప్ మీద చూపడం లేదని, కాబట్టే జిల్లాలో దొంగతనాలు, నేరాలు పెరిగిపోయాయనే విమర్శలు కూడా వెల్లువెత్తాయి. ఈమధ్యకాలం వరకు కూడా జిల్లాలో దొంగతనం లేని రోజంటూ వుండేదికాదు. జిల్లాలో పోలీసు పనితీరు అధ్వాన్నంగా మారింది. రాజకీయంగా ఎస్పీపై దాడి మొదలైంది. ఆనం సోదరులు ఎస్పీని లక్ష్యంగా చేసుకుని పలుసార్లు ధ్వజమెత్తారు. ఆయన బదిలీకి తీవ్రంగా ప్రయత్నించారు. అయితే అదే సమయంలో ఆనంకు డిజిపికి పడకపోవడంతో, ఆనం మీదున్న పంతంతోనే ఇంతకాలం డిజిపి దినేష్‌రెడ్డి ఎస్పీని బదిలీ చేయకుండా ఇక్కడే నిలిపాడు. ఇప్పుడు కూడా ఆయనది సాధారణ బదిలీయే!

ఎస్పీ రమణకుమార్ మానవత్వం, మంచితనం నిండుగా వున్న మనిషి. నిజాయితీపరుడు. తాను వ్యక్తిగతంగా వాడుకునే డిపార్ట్‌మెంట్ వాహనాలకు, సెల్‌ఫోన్‌లకు కూడా సొంతంగానే బిల్లు కడతాడనే పేరుంది. అయితే పోలీసు శాఖలో నిజాయితీతో పాటు కరుకుతనం వుండాలి. అదొక్కటే ఆయనలో తగ్గింది. ఆయన గట్టిగా వుండకపోబట్టే జిల్లా పోలీసువ్యవస్థలో నిర్లక్ష్యం ఆవరించింది. ఈ పరిస్థితిని కొత్త ఎస్పీ అయినా మారుస్తాడని ఆశిద్దాం.

# గూడూరు డివిజన్ వార్తలు

## కోటివ్యయంతో రోటరీ మోక్షధామం



పార్థివ నిలయంను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి పనబాక లక్ష్మీ

గూడూరు రోటరీక్లబ్ నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాలు అభినందనీయమని కేంద్రమంత్రి పనబాక లక్ష్మి అన్నారు. రెండోపట్టణంలోని అడవయ్యకాలనీలో రోటరీక్లబ్ గోల్డెన్‌జూబ్లీ కార్యక్రమంలో భాగంగా కోటిరూపాయల వ్యయంతో నిర్మించిన అల్లారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి రోటరీ మోక్షధామంను ఇటీవల ఆమె ప్రారంభించారు. ముందుగా గూడూరులో బాడుగ ఇళ్లలో వుంటూ చనిపోయిన వారి దేహం వుంచుకొనుటకు డాక్టర్ చెరుకూరు జనార్ధన రెడ్డి వారి తండ్రి కీర్తిశేషులు చెరుకూరు వెంకురెడ్డి జ్ఞాపకార్థం 8లక్షలతో కట్టించిన పార్థివ నిలయంను కేంద్రమంత్రి పనబాక లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గూడూరు పట్టణ ప్రజలకు ఈ పార్థివ నిలయం ఎంతో ఉపయోగకరంగా వుంటుందని తెలిపారు. ఈ నిలయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఇప్పటికే రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రజల సౌకర్యార్థం దాతల సహకారంతో మోక్షధామంని నిర్మించడం అభినందనీయమన్నారు. 20లక్షలు అందజేసిన అల్లారెడ్డి రవికుమార్ రెడ్డితో పాటు ఇతర దాతలను ఆమె అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పనబాక కృష్ణయ్య, డిఎస్పీ చౌడేశ్వరి, కమీషనర్ సుశీలమ్మ, రోటరీ అధ్యక్షురాలు డాక్టర్ మెహర్మణి, రొటేరియన్లు డాక్టర్ సి.ఆర్.రెడ్డి, డాక్టర్ సి.జనార్థన్‌రెడ్డి, డాక్టర్ సి.రోహిణి, కె.సుందరరామిరెడ్డి, కె.సీతారెడ్డి, బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి, కె.మునిగిరీష్, దశరథరామిరెడ్డి, కృష్ణయ్య, హనుమంతరావు, మయూరి శ్యాంయాదవ్, వీరిబోయిన రాఘవయ్య, కాంగ్రెస్‌పార్టీ గూడూరు పట్టణ అధ్యక్షుడు మనుబోలు హరిప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, పాల్గొన్నారు.

## డిప్యూటీ తహశీల్దార్లకు సన్మానం



సన్మానం అందుకుంటున్న డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి దంపతులు



సన్మానం అందుకుంటున్న డిప్యూటీ తహశీల్దార్ గోవిందస్వామి

గూడూరు డిప్యూటీ తహశీల్దార్‌గా మన్నారపు సారంగపాణి, బందిల గోవిందస్వామి సివిల్ సప్లయిస్ డీటీగా చేసిన సేవలు అభినందనీయమని ఆర్డీఓ మధుసూధనరావు అన్నారు. సొసైటీ ప్రాంతంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి రోటరీభవన్‌లో ఈ నెల 1వ తేదీన మన్నారపు సారంగపాణి, బందిల గోవిందస్వామి ఉద్యోగ విరమణ సన్మానసభ నిర్వహించారు. ఈ సభకు గూడూరు ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రిటైరైన సారంగపాణి మాట్లాడుతూ గూడూరు తహశీల్దార్ కార్యాలయంలో 1983లో జూనియర్ అసిస్టెంట్‌గా చేరి, తర్వాత పెళ్లకూరు, నాయుడుపేట ఆర్ఐగా చేసి 2006 సంవత్సరంలో డిప్యూటీ ఎమ్మార్వోగా బాలయపల్లిలో చేసి తిరిగి మరల 2011జూలైలో గూడూరు డిప్యూటీ తహశీల్దార్‌గా చేరి జూన్ 30వ తేదీన తహశీల్దార్ ఆఫీసులో రిటైరైనానని తెలిపారు. సైదాపురం తనసొంత గ్రామమని, మా తండ్రి 40సంవత్సరాలుగా సర్పంచ్‌గా పనిచేశారన్నారు. రిటైరైన బందిల గోవిందస్వామి మాట్లాడుతూ 1983లో తను కూడా జూనియర్ అసిస్టెంట్‌గా చేరి ప్రస్తుతం సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్‌గా రిటైరయ్యానని తెలిపారు. అలాగే డిప్యూటీ తహశీల్దార్‌గా పదోన్నతి పొందిన గీతావాణి, బదిలీపై వెళ్ళిన శోభారాణి, వీఆర్వో జయకుమార్, సర్వేయర్ మల్లికార్జునరావుకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా గూడూరు తహశీల్దార్ మైత్రేయ, ఆర్ఐలు విష్ణు, శ్రీనివాసరావు, వీఆర్వోలు రమణయ్య, అంకయ్య, నాగార్జునరెడ్డి, శివకుమార్, శ్రీనివాసులు, ప్రజాసంఘాల నాయకులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ సేవలు అభినందనీయం




విద్యార్థులకు బహుమతులందజేస్తున్న జిల్లా ఎస్పీ రమణకుమార్

గూడూరు రోటరీక్లబ్ చేపడుతున్న సేవలు అభినందనీయమని జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్ అన్నారు. స్థానిక రోటరీ భవన్‌లో గత నెల 30న రోటరీ, ఇన్నర్‌వీల్ క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ రమణకుమార్ మాట్లాడుతూ రోటరీ, ఇన్నర్‌వీల్ క్లబ్‌ల ద్వారా సేవలను మరింత విస్తృతం చేయాలన్నారు. ఆర్థికంగా వెనుకబడిన సెక్సువర్కర్లను కనిపెట్టి స్వచ్ఛంధ సంస్థలు వారిని దగ్గరకుతీసి, వారికి ఉపాధి కల్పించాల్సిందిగా ఆయన కోరారు. అనంతరం రోటరీ అధ్యక్షుడుగా మయూరిశ్యాంయాదవ్, కార్యదర్శిగా వై.చంద్రశేఖర్‌రెడ్డి, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలిగా కనుమూరు సీతారెడ్డి, కార్యదర్శిగా వై.లక్ష్మీ ప్రమాణస్వీకారం చేశారు. ప్రతిభకనపరిచిన విద్యార్థులకు నగదు బహుమతులను ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మాజీగవర్నర్లు రామలింగారెడ్డి, సురేంద్రరెడ్డి, డిఎస్పీ చౌడేశ్వరి, డాక్టర్ సి.ఆర్.రెడ్డి, డాక్టర్ జనార్ధన్‌రెడ్డి, డాక్టర్ సి.రోహిణి, మెహర్మణి, కనుమూరు సుందరరామిరెడ్డి, కె.మునిగిరీష్, దయాకరరెడ్డి, జీడిరెడ్డి, గోపాలరావు, రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

### చంద్రప్రభ వాహనంపై

## శ్రీవారి విహారం



గూడూరు పట్టణంలోని రాజా వీధిలో వెలసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి పంచాదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇటీవల శ్రీవారు చంద్రప్రభ వాహనంపై విహరించారు. ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, పాలాభిషేకం అనంతరం విష్ణుసహస్ర నామ పారాయణం చేశారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామి వారికి ప్రత్యేకపూజలు, హోమాలు జరిపారు. సాయంత్రం స్వామివారికి పల్లకీసేవ, సహస్రదీపాలంకరణ, ఊంజల్‌సేవ జరిగాయి. రాత్రి స్వామివారికి చంద్ర ప్రభ అలంకారం చేసి ట్రాక్టర్‌పై ఉంచి, విద్యుత్ దీపాలంకరణ, మేళతాళాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ శ్రీకంఠి రామమోహన్‌రావు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూములను

## పేదలకు పంచాలి

వెంకటగిరి మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పిహెచ్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆర్డీఓ కార్యాలయం ఎదుట సోమవారం వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. ఆయన ఆర్డీఓ మధుసూధనరావును కలసి అర్హులైన పేదలకు ప్రభుత్వ భూములను పంచాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పార్థసారధి, బాలకృష్ణ, భాస్కర్‌రావు, జగ్గయ్య, శేఖర్, రమణమ్మ, బాలగురవయ్య పాల్గొన్నారు.

## మూ'వీ'క్షణం



## ప్రిన్స్ పక్కన దీపికా

బాలీవుడ్ వైపు తాను వెళ్ళకుండా బాలీవుడ్ హీరోయిన్లనే తెలుగు తెరపైకి రప్పిస్తున్నాడు ప్రిన్స్ మహేష్. క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న 'శివం' సినిమాలో ప్రిన్స్ సరసన సోనాక్షిసిన్హాను హీరోయిన్‌గా ఎంపిక చేయడం జరిగింది. కాగా శ్రీను వైట్ల దర్శకత్వంలో మహేష్ హీరోగా తెరకెక్కించనున్న 'ఆగడు' సినిమాలోనూ బాలీవుడ్ భామ దీపికా పదుకొనెను హీరోయిన్‌గా ఎంపిక చేశారు.



## హీరోయిన్ దొరక్క... 'జయసింహా' ఆగింది

బాలయ్య, బోయపాటి శ్రీనుల సినిమా 'జయసింహా' షూటింగ్ వాయిదా పడింది. దీనికి కారణం బాలయ్య ఇక్కడ లేదని బసవతారకం హాస్పిటల్ ఫండ్స్ కోసం దుబాయ్‌లో తిరుగుతున్నాడని బోయపాటి చెబుతున్నాడు. అయితే అసలు కారణం మాత్రం అదికాదని తెలుస్తుంది. హీరోయిన్‌ను ఎంపిక చేయకుండానే బోయపాటి సినిమాను మొదలుపెట్టేసాడు. నందమూరి యువరత్న పక్కన నటించే నాయిక కోసం ఆయన అన్ని వుడ్‌లను గాలించాడు. కాని ఎవ్వరిని అడిగినా నో అనడంతో ఎంతకీ హీరోయిన్ దొరక్క సినిమాను వాయిదా వేసినట్లు తెలుస్తుంది.



## హీరో నుండి హీరోకే...!

హీరోగా నిలదొక్కుకోవాలనే పట్టుదలతో 'తొలివలపు' చిత్రం ద్వారా తెరపైకి వచ్చిన గోపిచంద్‌కు ఆదిలోనే చుక్కెదురైంది. ఆ సినిమా ఫ్లాప్ కావడంతో హీరో ఛాన్స్‌లు లేక విలన్ అవతారం ఎత్తాడు. తేజ నిర్మించిన 'జయం' చిత్రంలో గోపిచంద్ విలనిజానికి మంచి గుర్తింపొచ్చింది. దాంతో వరుసగా 'నిజం', 'వర్షం' సినిమాల్లోనూ ఆయనకి ప్రతినాయకుడి పాత్రలు వచ్చాయి. ఇక తెలుగుసినిమాలో అతను విలన్‌పాత్రలకు పరిమితం అనుకున్న తరుణంలో 'యజ్ఞం' చిత్రంతో మరోసారి హీరో అవతారమెత్తాడు. ఆ సినిమా హిట్ అవడంతో ఇక ఆయనకు హీరోగా వెనుతిరిగి చూడాల్సిన అవసరం రాలేదు. ఆంధ్రుడు, రణం, లక్ష్యం, శౌర్యం వంటి సినిమాలు గోపిచంద్ ఇమేజ్‌ను పెంచాయి. 'వాంటెడ్', 'మొగుడు' వంటి సినిమాలు ఇటీవల ఫ్లాప్ కావడం ఆయన కెరీర్‌ను కొంచెం ఇబ్బందుల్లో పడేసినా రాబోయే 'సాహసం' అతని కెరీర్‌ను మలుపుతిప్పుతుందని సినీ పరిశ్రమలో టాక్!



'లీడర్'తో హీరోగా వచ్చిన రానా 'నేను నా రాక్షసి', 'కృష్ణం వందే జగద్గురుమ్'లో హీరోగా కనిపించారు. ఆ తర్వాత ఆయనకన్నీ రెండో ప్రాధాన్యత కలిగిన క్యారెక్టర్లే దొరుకుతున్నాయి. బాలీవుడ్ సినిమా 'ఏ జవానీ హైదివానా'తో పాటు సిద్దార్థ సినిమా 'సమ్‌థింగ్ సమ్‌థింగ్' సినిమాల్లో స్పెషల్ క్యారెక్టర్లు వేసారు. తమిళంలో అజిత్ హీరోగా వస్తున్న 'వలై'లోనూ ఆయనది అతిథిపాత్రే. గుణశేఖర్ రూపొందిస్తున్న 'రుద్రమదేవి'లో ఆమె భర్త వీరభద్ర చాళుక్యుని పాత్రలో నటిస్తున్నారు. ఇది కూడా నామమాత్రపు పాత్రే! అలాగే ప్రభాస్ 'బాహుబలి'లోనూ అతని తమ్ముడిగా నటిస్తున్నారు. దీనినిబట్టి రానా ఇక హీరో పాత్రలకు పనికిరాడనే గుసగుసలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి.

## ఇక హీరోగా పనికి 'రానా'?

PDF Compressor Free Version



తమిళనాట తెలుగువారికి...

# వీరవనిత వరాలు



జయలలితను కలిసిన తెలుగు సంఘాల ప్రతినిధులతో 'తెలుగు సమైక్యవేదిక' సమన్వయకర్త కె.అనిల్‌కుమార్‌రెడ్డి, ఆస్కా పూర్వఅధ్యక్షులు కె.నరసారెడ్డి


ఆమె తమిళులందరికీ "పురుచ్చితలైవి"(వీరవనిత). తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీమతి జయలలితకు ఇది ముద్దుపేరు. సంచలనాత్మక నేతగా ఎదిగిన జయలలితను ఇటీవల మద్రాసులోని తెలుగు సంఘాల ప్రతినిధులంతా వెళ్ళి కలిశారు. తమిళనాడులో 25శాతంపైగా వున్న తెలుగువారి కోసం ఒక ఆంధ్రాభవన్‌ని నిర్మించుకోవడానికి స్థలాన్ని మంజూరు చేయవలసిందిగా ఆమెను కోరారు. అంతేకాకుండా తమిళ పాఠశాలల్లో తెలుగును తొలగించారని మూడవ భాషగా తెలుగును అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగు అకాడమీని స్థాపించడానికి కూడా చేయూతనివ్వవలసిందిగా ఆమెను కోరారు.

ఆంధ్రా సోషల్ కల్చరల్ అసోసియేషన్(ఆస్కా) పక్షాన కె.నరసారెడ్డితో పాటు తెలుగు సంఘాల ప్రతినిధులు ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ ప్రసాద్, తెలుగు సమైక్యవేదిక సమన్వయకర్త కె.అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రముఖ నేపథ్యగాయకుడు ఘంటసాల రత్నకుమార్, మరో సినీనిర్మాత కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, టంగుటూరు రామకృష్ణ, గొల్లపల్లి ఇజ్రాయేల్, నారాయణగుప్తా తదితరులు జయలలితను కలిసినవారిలో వున్నారు.

తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య, ప్రముఖ వైద్యుడు డా॥ ముద్దుకృష్ణారెడ్డిలు తీసుకున్న చొరవతో దాదాపు అరగంటసేపు జయలలిత తెలుగుసంఘాల ప్రతినిధులతో ముచ్చటించారు. తెలుగువారితో ఆమె తెలుగులోనే మాట్లాడడమే కాకుండా అన్ని విన్నపాలకూ సానుకూలంగా స్పందించి వీలయినంత త్వరలో తెలుగువారి కోర్కెలన్నీ తీరుస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా పాఠశాలల్లో తెలుగు వుండేలా రానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రకటన చేసి తక్షణమే అమలయ్యేలా చూస్తానని కూడా ఆమె తెలుగు వారికి భరోసా ఇచ్చారు.

జయలలిత ముఖ్యమంత్రి అయిన రెండేళ్ళకు తొలిసారిగా తెలుగోళ్ళంతా ఆమెను కలిసి తమ కోర్కెలను ఆమె ముందు ఆవిష్కరించడం, ఆమె వెంటనే సానుకూలంగా స్పందించి వరాలను కురిపించడం తెలుగు పట్ల, తెలుగువారి పట్ల జయలలితకున్న మమకారాన్ని స్పష్టం చేస్తుందన్న అభిప్రాయాన్ని ఆమెను కలిసిన తెలుగువారంతా వ్యక్తపరిచారు. శుభం!

# డా॥ సి.యం.కె.రెడ్డికి మరో ప్రతిష్ఠాత్మక అవార్డు




చెన్నైలోని తెలుగు వారికేకాక ఆంధ్రా నుండి వెళ్ళే తెలుగువారికి సైతం తన వైద్య సేవలం దిస్తూ గత 4దశాబ్దాల కాలంలో ఎన్నో అవార్డులను, సత్కారాలను పురస్కారాలను తన స్వంతంచేసుకున్న ఘనత డాక్టర్ చిల్లకూరు ముద్దుకృష్ణారెడ్డిది. తన హాల్‌స్టెడ్ సర్జికల్ క్లినిక్ ద్వారా ప్రజలకు అందు బాటులో వుంటూ అపోలో హాస్పిటల్ లాంటి కార్పొరేట్ ఆసుపత్రులను ఓవైపు సందర్శిస్తూ యం.జి.ఆర్ మెడికల్ కాలేజీతోపాటు భారతదేశంలోని పలు వైద్య సంస్థలలో పాఠా లను బోధిస్తూ తనకు తాను పనిని కల్పించుకుంటూ ఒక్క క్షణం కూడా ఖాళీగా గడపని వైద్యమేధావి డా॥ సి.యం.కె.

ఓ వైపు వైద్యరంగంలో తనదైన శైలిలో గుర్తింపును పొందు తూనే మరోవైపు సాహిత్య, సాంస్కృతిక, సేవారంగాలలో కూడా తన ముద్రను వేసుకుంటూ పలు సంస్థలలో కీలక పదవులను ఆయన అలంకరించాడు. స్థానికసంస్థల నుండి జాతీయ అంత ర్జాతీయ స్థాయిలో అనేక పురస్కార సత్కారాలను సి.యం.కె.రెడ్డి అందుకున్నాడు.

ఇంగ్లండ్‌లోని బ్రిటీష్ సౌత్ ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు "జీవిత సాఫల్య పురస్కారం"తో డా॥ సి.యం.కెని జూన్ 27వ తేదీన లండన్‌లోని హౌస్ ఆఫ్ పార్లమెంటులో సత్కరించారు. మెడిసిన్, వైద్య విద్య, సామాజిక రంగాలలో అందించిన సేవలతో పాటు లండన్‌లోని రాయల్ కాలేజ్‌లో వైద్యవిద్య లోని పలు అంశాలలో జరిపిన పరిశోధనలకు గుర్తుగా ఆయనకు ఈ అవార్డు లభించింది.

దక్షిణ భారతదేశం నుండి ఎంపికైన ఏకైక వ్యక్తిగా డా॥ సి.యం.కె ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా హౌస్ ఆఫ్ పార్లమెంటులో ప్రసంగించే అవకాశం కూడా సి.యం.కెకి ఒక్కడికే దక్కడం గమనార్హం. తనకు లభించిన పురస్కారానికి ప్రతిస్పందిస్తూ మెడికల్ టూరిజం గురించి సి.యం.కె.రెడ్డి చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. భారతదేశంలో లభిస్తున్న అత్యాధునిక వైద్య సదుపాయాలకు ఆకర్షితులై అనేక దేశాల పౌరులు వైద్యం కోసం ఇండియాకి తరలిరావడం యావత్ భారతజాతి గర్వించదగ్గ అంశంగా ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నాడు. నెల్లూరీయుల ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేస్తున్న డాక్టర్ గారికి "లాయర్" శుభాకాంక్షలు.




Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1& Main Road, Magunta Layout, NEL' ORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.